# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 322 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 3 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME : 10 ISSUE :322 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 3 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur



## పథకాల అమలే కాదు..
# ఫలితాలు రాబట్టాలి

### ఏడాదిలోపే సాధించేలా ప్రణాళిక ఉండాలి

### అంగన్వాడీల్లో మౌలిక వసతులపై దృష్టి పెట్టండి

### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

### మహిళా శిశు సంక్షేమం పై సీఎం చంద్రబాబు సమీక్ష



**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు పలు కీలక శాఖలపై నేడు (శుక్రవారం) సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. విద్యుత్, ఎక్సైజ్, పౌరసరఫరాల, మహిళా శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి మంత్రి సంధ్యారాణి మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు, గర్భిణీ మహిళలు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు పౌష్టికాహారం అందించే పథకాల పై అధికారులతో చర్చిస్తున్నారు.

## సీఆర్డీఏ పరిధి 8,252 చ.కి.మీ
# ఉండేలా నిర్ణయించాం

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం

### మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి నారాయణ

### కోర్ క్యాపిటల్ పరిధి తిరిగి 217 చ.కి.మీ ఉండేలా నిర్ణయం

### సీఆర్డీఏ కోసం 32 మంది కన్సల్టెంట్ల నియామకంపై నిర్ణయం

### న్యాయ పరిశీలన తర్వాత ఆర్-5 జోన్ పై కార్యాచరణ

### అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై 6 ఐకానిక్ బ్రిడ్జిలు

**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాజధానిలో సోమ, మంగళవారాల్లో జంగిల్ క్లియరెన్స్ ప్రారంభించామని చెప్పారు. రాజధానిలో భూములు తీసుకున్న సంస్థలను సంప్రదిస్తామని, ఆయా సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువును మరో రెండేళ్లకు పెంచామని వెల్లడించారు. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నేటి సమావేశంలో నిర్ణయించామని మంత్రి నారాయణ తెలిపారు. సీఆర్డీఏలో 778 మంది ఉద్యోగులను

వివరాలు 2లో..



## హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

- త్వరలో క్రీడా పాలసీ... హర్యానా రాష్ట్ర విధానాన్ని పరిశీలిస్తున్నామన్న సీఎం
- సిరాజ్‌కు విద్యార్హత లేకపోయినప్పటికీ గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నట్లు వెల్లడి
- భూమి ఉంటే మండలానికో మినీ స్టేడియానికి నిధులు ఇస్తామన్న సీఎం

వివరాలు 2లో..





## అమరావతి రైతులకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

- నిన్న సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం
- అమరావతి రైతులకు మరో ఐదేళ్లు కౌలు చెల్లించాలని నిర్ణయం
- నాడు అమరావతి కోసం 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు
- పదేళ్ల పాటు వారికి కౌలు చెల్లించాలని నాటి ప్రభుత్వం నిర్ణయం
- పదేళ్ల గడువు ముగియడంతో, మరో ఐదేళ్లకు పొడిగించాలని నిన్న సమావేశంలో నిర్ణయం





వివరాలు 2లో..

### శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద..
## 10గేట్లు ఎత్తి నీటి విడుదల



**పెన్ పవర్ డెస్క్:**శ్రీశైలం జలాశయానికి జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న భారీవర్షాలకు శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 4లక్షల 89వేల361 క్యూసెక్కుల

వివరాలు 2లో..

## నీట్ యూజీ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాల వల్లనే లీకేజీ
- పరీక్ష రద్దు అవసరం లేదని గతంలోనే తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు
- తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలన్న ధర్మాసనం




**పెన్ పవర్ డెస్క్:**నీట్ యూజీ పరీక్షల లీకేజీపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం (శుక్రవారం) కీలక వ్యాఖ్యలు చేసింది.

వివరాలు 2లో..

### గతంలో ఎప్పుడూ లేదు...
## ఒక్కరోజులోనే 97.54 శాతం మందికి పెన్షన్లు అందించాం

- మొన్న ఆగస్టు 1న ఏపీలో సామాజిక పెన్షన్ల పంపిణీ
- 64 లక్షల మందికి రూ.2,737 కోట్ల పంపిణీ
- ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చిందన్న సీఎం చంద్రబాబు
- ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు కూడా మొన్ననే ఇచ్చామని వెల్లడి



వివరాలు 2లో..

## వయనాడ్ వరద బాధితులకు ఇండ్లు కట్టిస్తాం

- వాయనాడ్‌లో కాంగ్రెస్ 100 ఇళ్లను నిర్మిస్తుంది: రాహుల్ గాంధీ
- మొన్నటి నుంచి తాను వాయనాడ్‌లోనే ఉన్నానన్న రాహుల్ గాంధీ
- మొన్న ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లానని వెల్లడి
- నిన్న పంచాయతీ అధికారులతో సమావేశమై ప్రమాద వివరాలు తెలుసుకున్నట్లు వివరణ



**పెన్ పవర్ డెస్క్:**వయనాడ్ వరద బాధితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ల్యాండ్ స్లైడ్స్ కారణంగా విధ్వంసానికి గురైన వయనాడ్ పరిధిలోని చురాల్ పరా, వెలారిమలా, ముండక్కయిలీ, పంచిరిమడోమ్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. శుక్రవారం ఆగస్టు 2,2024 కూడా ల్యాండ్ స్లైడ్ తో ధ్వంసమైన గ్రామాల్లో పర్యటించారు. పునరావాస కేంద్రాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. స్థానిక అధికారులను కలుసుకొని నష్టం అంచనా వేశారు.

వివరాలు 2లో..

## కర్ణాటక గవర్నర్ పై సీఎం సిద్ధరామయ్య ఎదురుదాడి

- 'ముడా' వ్యవహారంలో సిద్ధరామయ్యకు రాజ్ భవన్ షోకాజ్ నోటీసులు
- కేంద్రం చేతిలో గవర్నర్ కీలుబొమ్మలా మారారన్న సిద్ధరామయ్య
- తప్పు చేయలేదు కాబట్టి తానేమీ భయపడబోనని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా బొత్స ఎంపిక

- ఆగస్టు 30న ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక
- ఈ నెల 6న నోటిఫికేషన్ విడుదల
- వైసీపీ నేతల అభిప్రాయాలు తెలుసుకున్న అనంతరం బొత్స పేరు ప్రకటించిన జగన్

వివరాలు 2లో..



## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అయ్యారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఆయన్ను పోలీసులు శుక్రవారం గన్నవ రంలోని ఆయన నివాసంలోనే అదుపులోకి తీసుకు న్నారు. మరోవైపు వంశీ హైదరాబాద్ నుంచి అమెరి కా

వివరాలు 2లో..

# సీఆర్డీఏ పరిధి 8,252 చ.కి.మీ ఉండేలా నిర్ణయించాం

- మొదటి పేజి తరువాయి
నియయమించుకుంటామని పేర్కొన్నారు. అంతేకాకుండా, సీఆర్డీఏ కోసం 32 మంది కన్సల్టెంట్లను నియమించుకోవడానికి నిర్ణయం తీసుకున్నట్టు వివరిం చారు. ముఖ్యంగా... 8,352.69 చదరపు కిలోమీటర్ల పరిధిలో సీఆర్డీఏ ఉండేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అదే సమయంలో కోర్ క్యాపిటల్ పరిధి తిరిగి 217 చదరపు కిలోమీటర్లు ఉండేలా నిర్ణయం తీసుకున్నామని నారాయణ చెప్పారు. సీడ్ క్యాపిటల్ నిర్మాణంపై సింగపూర్ ప్రతినిధులను సంప్రదిస్తామని వెల్లడించారు.
నాలుగు లేన్లుగా కరకట్ట నిర్మాణం చేపడతామని, అమరావతికి ఓఆర్ఆర్, ఈఆర్ఆర్ ఉంటాయని వివరించారు. అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై 6 ఐకానిక్ బ్రిడ్జిలు నిర్మిస్తామని తెలిపారు.
ఇక, న్యాయ పరిశీలన తర్వాత ఆర్–5 జోన్ పై కార్యాచరణ ప్రారంభించాలని నేటి సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా నిర్మాణంపై సింగపూర్ ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని అన్నారు.

## సంపాదకీయం

### వేలి ముద్రలు చూసి ఎలాంటి వారో చెప్పొచ్చు..

ఫేస్ రీడింగ్... హస్తసాముద్రికం... పుట్టిన తేది... పేరు.. ఇలా అనేక రకాలుగా మనిషి వ్యక్తిత్వం...స్వభావం.. జీవితంలో జరిగే మంచి చెడులను జ్యోతిష్యనిపుణులు అంచనా వేసి చెబుతుంటారు. అయితే ఇప్పుడు వేలిముద్రల ఆధారంగా కూడా వ్యక్తిత్వం..వారు ఎలాంటి వారు.. ఏవిధంగా ప్రవర్తిస్తారో తెలిసిపోతుందని కొంతమందిఅంచనా వేస్తున్నారు.
వేలిముద్రలు.. మన ఐడెంటిటీని చెప్పడంలో ప్రధాన పాత్రను పోషిస్తాయి. ఏ ఇద్దరు వ్యక్తుల వేలిముద్రలు ఒకేలా ఉండవు. ఆర్థిక లావాదేవీలైనా, క్రైమ్ సంబంధిత అంశాలైనా కూడా ఒక నిర్దోషిని గానీ.. ఒక నేరస్థుడిని పట్టుకోవడంలో వీటినే ఆధారంగా చేసుకుంటారు నిపుణులు. మరి అలాంటి వేలిముద్రలు మీ గురించి ఏ విషయాలు చెబుతాయోనని మీరెప్పుడైనా ఆలోచించారా.? న్యూరోసైన్స్, జెనెటిక్స్, డెర్మటోగ్లిఫిక్స్, సైకాలజీ విభాగాల్లో జరిగిన కొన్ని పరిశోధనలు.. వేలిముద్రలు మన వ్యక్తిత్వాన్ని అంచనా వేయొచ్చునని తేలింది. వేలిముద్రలు అనేవి సాధారణంగా మూడు రకాలుగా విభజించబడ్డాయి. అవే లూప్స్, కర్వ్స్, వోర్ల్స్. ప్రతి రకం విభిన్న వ్యక్తిత్వ లక్షణాలను ప్రతిబింబిస్తాయని పరిశోధకుల అంచనా వేస్తున్నారు. ఇప్పుడు దాదాపుగా అన్ని కంపెనీలు.. ఎంప్లాయిస్? అటెండన్స్? కు కూడా %ఖీఱఅస్త్రవతీ ఱవజూతీఎంఱశీఅ% ను ఉపయోగిస్తున్నారు. కొన్ని కార్పొరెట్? స్కూళ్లలో విద్యార్థుల అటెండన్స్? కు కూడా ఈ పద్దతినే ఉపయోగిస్తున్నారు. శంఖు ఆకారం(లూప్స్): ఈ ఆకారంతో వేలిముద్రలున్న వ్యక్తులు చాలా నెమ్మదస్తులు, అలాగే ప్రశాంతమైన స్వభావం కలిగినవారు. ఎప్పుడూ అందరికంటే వెనుక తాము ఉన్నామని ఆలోచించే వ్యక్తులు వీరట. మొదలుపెట్టే పని ఏదైనా కూడా.. వీరు కష్టపడుతూనే ప్రారంభిస్తారు. సానుభూతి వీరికున్న ఏకైక లక్షణం.. దీనితో స్నేహితులను సంపాదించుకుంటారు. నిజాయితీగా ఉన్నామంటూ డప్పుకొట్టుకుంటారు. ఎక్కువగా పగటికలలు, ఊహల్లో విహరిస్తుంటారు. వీరికి ఏ పనిలోనూ సంతృప్తి ఉండదు. ఎప్పుడూ బోర్ ఫీల్ అవుతుంటారు. అందుకే ఉద్యోగాలు కూడా ఎక్కువగా మారుతుంటారు.
వంపు గీతలు(కర్వ్స్): ఈ ఆకారంతో వేలిముద్రలున్నవారు చాలా ధైర్యవంతులు.. గుండె నిండా ఆత్మవిశ్వాసం కలిగి ఉండటమే కాదు.. ప్రతీ పనిలోనూ ఆచరణాత్మకంగా వ్యవహరిస్తారు. స్ట్రాంగ్ పర్సన్స్ కూడా వీరు. ఒక పని విషయంలో నిర్ణయం తీసుకున్నారంటే.. ఎవ్వరూ కూడా వీరిని దాని నుంచి తప్పించడం కష్టం. ఆచరించే నమ్మకాలైనా, స్నేహితులైనా.. అన్నింటా నిజాయితీగా ఉంటారు. సోమరితనం వీరికి ఉండదు. మారుతున్న ప్రపంచంతో వీరు ఎక్కువగా మారారు.వృత్తాకారం(వోర్ల్స్): ఈ ఆకారంతో వేలిముద్రలు ఉన్నవారు ఎక్కువగా ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. ఎక్కువగా రిజర్వ్ గా ఉండటమే కాదు.. వారికి నచ్చినట్టుగా పనులు చేయడానికి ఇష్టపడతారు. చుట్టూ ఉండే పరిస్థితులను తమ విజయానికి వినియోగించుకోవడం వీరికి వెన్నతో పెట్టిన విద్య..స్వార్థంతో పాటు కొంచెం స్వతంత్ర భావాలు.. అలాగే మనసులోని విషయాలను ఇతరులతో పంచుకోవడం లాంటివి వీరిలోని కొన్ని లక్షణాలు. వీరికున్న తెలివి, ప్రతిభ, అలాగే క్రియేటివ్ థాట్స్ విజయం వైపు వెళ్లేలా చేస్తాయి.

## వయనాడ్ వరద బాధితులకు ఇండ్లు కట్టిస్తాం

- మొదటి పేజి తరువాయి
ఈ భారీ విధ్వంసంలో నిర్వాసితులైన వారిని ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.
వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో కలిసి వయనాడ్ లో పర్యటించారు. పంచిరిమడోమ, ముండకయిలీ ప్రాంతాలతోపాటు రిలీఫ్ క్యాంపులను సందర్శించారు. నేను గత రెండు రోజులుగా వయనాడ్ లో పర్యటిస్తున్నారు.. ఇది భయంకరమైన విపత్తు.. నిన్న వరద బాధిత ప్రాంతాలకు వెళ్లాను. రిలీఫ్ క్యాంపులను సందర్శించాం. నష్టాన్ని అంచనా వేశాం.. ఇవాళ శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించి.. మృతుల సంఖ్య, గల్లంతయిన వారి ఆచూకీ , ఆస్తి నష్టం వంటి వివరాలను తెలుసుకున్నాం.. అధికారుల లెక్కల ప్రకారం వందలాది ఇండ్లు ధ్వంసమయ్యాయి. వయనాడ్ వరద బాధితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ఈ భయంకర విపత్తులో ఇండ్లు కోల్పోయినవారికి 100 ఇండ్లు కట్టిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.
మరోవైపు వయనాడ్ వరద విపత్తులో ఇప్పటివరకు 302 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు 206 మంది ఆయూకీ ఇంకా లభించలేదు. 1500 మంది రెస్క్యూ సిబ్బంది వరద బాధిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చురాల్ పరా, వెలారిమలా, ముండక్కయిలీ, పంచిరిమడోమ్ వంటి ల్యాండ్ స్లైడ్ ప్రభావ ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద.. 10గేట్లు ఎత్తి నీటి విడుదల

- మొదటి పేజి తరువాయి
ఇన్ ఫ్లో ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా..ప్రస్తుతం రిజర్వాయర్?లో 883.30 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 206.0996 టీఎంసీలకు చేరింది. కుడిగట్టు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

## అమరావతి రైతులకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ రాజధాని అమరావతి రైతులకు శుభవార్త చెప్పారు. రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు మరో ఐదేళ్ల పాటు కౌలు చెల్లించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు.
సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారాయణ కూడా హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాకు వివరాలు తెలిపారు.
2014లో రాష్ట్ర విభజన అనంతరం ఏపీ ప్రభుత్వం అమరాతి రైతుల నుంచి రాజధాని కోసం 30 ఏకరాల భూమిని సేకరించింది. పదేళ్ల పాటు రైతులకు వార్షిక కౌలు చెల్లించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడా పదేళ్ల గడువు పూర్తి కావడంతో,
నేడు సీఎం చంద్రబాబు సీఆర్డీఏ సమావేశంలో కౌలు అంశంపై చర్చించారు. అమరావతి రైతులకు వార్షిక కౌలును మరో ఐదేళ్లకు పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి నారాయణ తెలిపారు. రైతు కూలీలకు మరో ఐదేళ్ల పాటు పింఛను చెల్లించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

## హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

**పెన్ పవర్ డెస్క్:** క్రీడల విషయంలో హర్యానా రాష్ట్రం విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ సిరాజ్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన బిల్లుపై శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... త్వరలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌ను బ్యాగరికంచెకు షిఫ్ట్ చేయాలని భావిస్తున్నామన్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీ పక్కన మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం బీసీసీఐతో చర్చించామన్నారు. అంతర్జాతీయస్థాయి క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలని బీసీసీఐని కోరామని, వారు కూడా అందుకు ముందుకు వచ్చారన్నారు. స్పోర్ట్స్ కోసం నిధులతో పాటు ప్రత్యేక కార్యాచరణ ఉంటుందన్నారు.క్రీడాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. సిరాజ్‌కు విద్యార్హత లేకపోయినప్పటికీ గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నట్లు చెప్పారు.రానున్న అసెంబ్లీ సమావేశాలల్లో స్పోర్ట్స్ పాలసీని ప్రవేశ పెడతామన్నారు. స్పోర్ట్స్ స్టేడియంల ఏర్పాటును ప్రోత్సహించే అంశంపై దృష్టి సారించామన్నారు. బీజేపీ సభ్యుడు చెప్పినట్లు మండలానికి ఓ మినీ స్టేడియం నిర్మిస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. కానీ తెలంగాణలో భూముల విలువ బాగా పెరిగి.. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకుండా పోయాయన్నారు. ఏ మండల కేంద్రంలోనైనా ప్రభుత్వ భూమి ఉంటే స్టేడియం నిర్మాణానికి బడ్జెట్ కేటాయించేందుకు తాము సిద్ధమన్నారు.
యువతను వ్యసనాల నుంచి బయటకు తీసుకురావడానికి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఈ సభపై ఆ బాధ్యత ఉందన్నారు. సభ్యులు సూచనలు, సలహాలు ఇస్తే క్రీడావిధానానికి పరిశీలిస్తామన్నారు.
యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియం సినిమా ఫంక్షన్లకు అంకితమైతే, గచ్చిబౌలిలోని స్టేడియం పెళ్లిళ్లు, పేరంటాలకు, సరూర్ నగర్ స్టేడియం, ఎల్బీనగర్ స్టేడియం రాజకీయ పార్టీల సమావేశాలకు ఉపయోగిస్తున్నారన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే బడ్జెట్‌లో క్రీడల కోసం రూ.321 కోట్లు కేటాయించామన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా బొత్స ఎంపిక

**పెన్ పవర్ డెస్క్:** ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈ మేరకు వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ నేతల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం జగన్ తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స పేరును ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఆగస్టు 30న ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో... ఆగస్టు 6న నోటిఫికేషన్, అదే రోజు నుంచి ఆగస్టు 13 వరకు నామినేషన్ల స్వీకరణ, ఆగస్టు 14న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఆగస్టు 16 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఆగస్టు 30న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో... విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మున్సిపల్ కార్పొరేషన్లు, జెడ్పీ, ఎంపీపీ సభ్యులు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## గతంలో ఎప్పుడూ లేదు... ఒక్కరోజులోనే 97.54 శాతం మందికి పెన్షన్లు అందించాం

**పెన్ పవర్ డెస్క్:** (ఆగస్టు 1) ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో స్వయంగా పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దానిపై ఇవాళ ట్వీట్ చేశారు. 1వ తేదీనే ఇంటి వద్ద రూ.2,737 కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పెన్షన్ల పంపిణీ ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంతగా... కేవలం ఒక్కరోజు వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 97.54 శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడించారు. "వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత. పెరిగిన పెన్షన్ ఆ పేదల జీవితాలకు భరోసానిస్తుంది. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు, అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే... ప్రభుత్వంలో భాగం, ప్రజలకు ఏ మంచి చేయాలన్నా వారే కీలకం. అలాంటి వర్గానికి కూడా 1వ తేదీనే జీతాలు అందేశాం. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు చెల్లించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అనేక సమస్యలు ఉన్నా రూ.5,300 కోట్లు విడుదల చేసి... వారికి దక్కాల్సిన జీతం 1వ తేదీనే చెల్లించాం.
రాష్ట్ర పునర్ నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకం. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కాదు, వారి సంక్షేమం గురించి ఆలోచించి, వారికి తగిన గౌరవం ఇచ్చే ప్రభుత్వం మాది. కలిసి కష్టపడదాం... రాష్ట్ర భవిష్యత్తును మారుద్దాం" అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## నీట్ యూజీ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి
పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు చేయాల్సిన అవసరం లేదని గత నెలలోనే తీర్పు ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం ..వాటి కారణాలు వెల్లడిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ లోపాల వల్లనే లీకేజీ జరిగిందని కోర్టు అభిప్రాయపడింది. పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు జరగలేదని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసే స్థాయిలో జరగలేదని ధర్మాసనం స్పష్టం చేసింది.ఝార?ండ్ లోని హజారీబాగ్, బీహార్ పాట్నా కేంద్రాల్లో మాత్రమే పేపర్ లీకేజీ జరిగిందని, దీనిపై సీబీఐ దర్యాప్తు కూడా జరుగుతున్నందున పరీక్ష రద్దు చేయాలని అనుకోవడం లేదని తెలిపింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీలో కొన్ని లోపాలు ఉన్నాయనీ, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది. ఇదే క్రమంలో పరీక్షల సంస్కరణల కోసం ఇస్రో మాజీ చీఫ్ కే రాధా కృష్ణన్ నేతృత్వంలో నియమించిన కమిటీకి ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్యానెల్ ను మరింత విస్తరించాలని సూచిస్తూ .. పరీక్ష విధానంలో లోపాలను చక్కదిద్దేందుకు అవసరమైన చర్యలపై సెప్టెంబర్ 30వ తేదీ లోగా నివేదిక అందజేయాలని స్పష్టం చేసింది. నివేదికను కమిటీ అందజేసిన అనంతరం వాటిలో అమలు చేసే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, విద్యాశాఖ రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది.వైద్య విద్యలో ప్రవేశం కొరకు నీట్ యూజీ పరీక్షను మే 5న నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 571 నగరాల్లో 4750 సెంటర్లలో పరీక్షలు జరగ్గా, 23 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ ఘటనతో పరీక్ష రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం ఈరోజు తుది తీర్పు వెల్లడించింది.


## కర్ణాటక గవర్నర్ పై సీఎం సిద్ధరామయ్య ఎదురుదాడి

**పెన్ పవర్ డెస్క్:** మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారంలో రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తనకు షోకాజ్ నోటీసులు పంపడం పట్ల సీఎం సిద్ధరామయ్య మండిపడ్డారు. గవర్నర్ కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యారని, రాజ్ భవన్ ను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. సిద్ధరామయ్య నేడు మైసూరు ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడుతూ, "ఇలాంటి వాటికి నేనెందుకు భయపడాలి? తప్పు చేస్తే కదా నేను భయపడాలి? ముడా వ్యవహారంలోనే నేను ఎలాంటి తప్పిదాలకు పాల్పడలేదు. బహుశా ఈ వ్యవహారంలో విపక్షనేత ఆర్.అశోక భయపడాలి" అని వ్యాఖ్యానించారు. గవర్నర్ షోకాజ్ నోటీసులు పంపడంతో ముఖ్యమంత్రి వణికిపోతున్నారని విపక్ష నేత అశోక వ్యాఖ్యానించడంపై సిద్ధరామయ్య పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మాజీ మంత్రులు శశికళ జోలే, మురుగేశ్ నిరానీ, జనార్దనరెడ్డి వంటి వారిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని, వారిపై ఫిర్యాదులు గవర్నర్ కార్యాలయంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. రాజ్ భవన్ ను కేంద్రం ఏ విధంగా ఉపయోగించుకుంటుందో చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్

- మొదటి పేజి తరువాయి
వెళ్లిపోయినట్లు వార్తలు విస్తృతమైన విషయం తెలిసిందే. ఈ పుకార్లన్నింటికీ చెక్ పెడుతూ ఆయన పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, గన్నవరం టీడీపీ ఆఫీసు ధ్వంసం కేసులో వంశీతో పాటు మొత్తం 18 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో వంశీ మినహా మిగిలిన వారిని కోర్టులో హాజరుపర్చారు.

# రుచి నాగేంద్రను ప్రత్యేకంగా సత్కరించిన జిల్లా కలెక్టర్



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 2 :** జగ్గంపేట రుచి హెూటల్ అధినేత సామాజిక సేవకుడు పాలచర్ల నాగేంద్ర చౌదరిని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ప్రత్యేకంగా సత్కరించి వెండి వినాయక ప్రతిమను అందించారు. శుక్రవారం జగ్గంపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాగేంద్ర ను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ప్రతి సోమవారం దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద 20 నెలల కాలంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు అన్నదానం చేస్తున్నామన్నారు. దీనికి రుచి అధినేత నాగేంద్ర చౌదరి నామమాత్రం చార్జీలు తీసుకుంటూ పెళ్లి భోజనంకు మించిన విందు భోజనం అందించడానికి ముందుకు వచ్చారన్నారు. ఆయన సేవలకు కలెక్టర్, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ సత్కారం చేశామని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# పోటీ పరీక్షలకు సమయం చాలా విలువైనది





● జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 2:** పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు సమయం చాలా విలువైనదని వృథా చేసుకోకుండా కోచింగ్ కు సమాయత్తం కావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. శుక్రవారం జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులు జిల్లా కలెక్టర్ షాన్మోహన్, శాసన మండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు, జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, జగ్గంపేట, పిఠాపురం జనసేన ఇన్చార్జ్లు తుమ్మలపల్లి రమేష్, మర్రెడ్డి శ్రీనివాసు పూర్ణకుంభంతో స్వాగతం పలికగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి కలెక్టర్ షాన్మోహన్ సగిలి మాట్లాడుతూ కోచింగ్ తీసుకునే విద్యార్థులు పాజిటివ్ దృక్పదంతో చదువుకుని పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష ఫలితం ఏదైనప్పటికీ అధైర్యచెందవద్దని సమయం వృథా చేసుకోవద్దని కలెక్టర్ సూచించారు. యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ మెట్ట ప్రాంత అభివృద్ధికి నెహ్రూ ఎంతో కృషిచేస్తారన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం సాహసోపేతమైన నిర్ణయమన్నారు. కష్టపడితేనే భవిష్యత్ ఉంటుందన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ ద్వారా కోచింగ్ తీసుకునే అందరూ ఖచ్చితంగా ఉద్యోగాలు సాధించాలన్నారు. రాబోయే రోజుల్లో విద్య పూర్తవగానే ఉద్యోగం వచ్చేలా జగ్గంపేట నియోజకవర్గంలో నూతన విద్యావిధానం ఏర్పాటు చేయడానికి కృషిచేస్తానన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో నిరుపయోగంగా 500 ఎకరాలు భూమి ఉందని దాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అనువుగా ఉంటుందని కలెక్టర్ దీనిపై దృష్టి పెట్టాలని నెహ్రూ కోరారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ప్రస్తుతం ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. జగ్గంపేటలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని దీనికి కలెక్టర్, ప్రభుత్వ పెద్దలు సహకరించాలని నవీన్ కోరారు. 60 రోజులు పాటు నిర్వహించే కోచింగ్ కు 432 మంది అభ్యర్థులు హాజరవుతారని వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశామని ఏమైనా లోటు పాట్లు ఉంటే చెపితే వెంటనే సరిదిద్దుతామన్నారు. మంచి ఫ్యాకల్టీతో కోచింగ్ ఇచ్చేందుకు సిద్ధపడ్డామని దాదాపు రూ.30లక్షల నుంచి 40లక్షల వరకు ఖర్చవుతుందని అభ్యర్థులంతా ఈసదావకాశాన్ని సద్విని యోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని నవీన్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్, రామకృష్ణుడు, ఎమ్మెల్యేలను నవీన్ సత్కరించారు. విద్యార్థులకు కోచింగ్ కు అవసరమయ్యే మెటీరియల్స్ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కోచింగ్ నిర్వహించే గోదావరి కోచింగ్ సెంటర్ దేశెట్టి రాంబాబు, అక్షర కాలేజీ ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ ను ఎమ్మెల్యే నెహ్రూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇన్చార్జి దాట్ల కృష్ణవర్మ, ఎస్ వి ఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, సర్పంచ్ బచ్చల నాగరత్నం పాల్గొన్నారు.



# ఇంటికి వెళ్లి ఫించన్ ఇచ్చిన..... జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్.

**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 2 :** వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ఎక్కడికక్కడ లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ పేర్కొన్నారు. ఎటపాక మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో వికలాంగ పింఛన్ వికలాంగుడికి జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛనులు,వితంతు పింఛన్లు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఎక్కడికి అక్కడ పంపిణీ కార్యక్రమం అన్ని గ్రామాలలో ప్రభుత్వ నిబంధన ప్రకారం లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సామాజిక పింఛన్లు సకాలంలో అందజేసే విధంగా ఎక్కడికక్కడ అధికారులను సిబ్బందిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు నిలిచిపోకుండా చర్యలు

డ్రెయిన్లు, కల్వర్టులను పరిశీలించిన కమిషనర్

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 2 :**కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు పలు జంక్షన్లలో డ్రైన్లను నగరపాలక సంస్థ కమిషనర్ భావన శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఉదయం ఐదున్నర గంటలకే ఆమె నగరంలోని భానుగుడి సెంటర్, టూటౌన్ ఫ్లైఓవర్ సెంటర్ మీదుగా ఆమె పర్యటించారు.అక్కడ పారిశుధ్య నిర్వహణ అమలు తీరును గమనించారు. డ్రెయిన్లు, కల్వర్టుల పనీతీరుపై ఎంహెచ్ఓ, శానిటరీ సూపర్వైజర్లను అడిగి తెలుసుకున్నారు.


-4 లో









# ఉల్లిగడ్డ అక్రమ రవాణా పై
# చర్యలు ఉన్నాయా... లేవా?

వరద బాధితుల ఉల్లిగడ్డలను దొంగిలించటానికి స్కెచ్

**వేలేరుపాడు,పెన్ పవర్,ఆగస్టు 2:**వెలేరుపాడు మండలంలోని వరద బాధితులకు ఆపన్న హస్తం అందించడానికి ప్రభుత్వం నుంచి ఉల్లిగడ్డలు,ఆలు గడ్డలు పెద్ద ఎత్తున వచ్చాయి.వాటిని శివకాశివపురంలోని బాలికల పాఠశాలలో భద్ర పరచగా,ఆ గడ్డలను గద్దలా ఎత్తుకు పోవడానికి ఓ వ్యక్తి సూత్రధారిగా మారాడు.వాటిని లోడ్ చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా దాటించే క్రమంలో మండలంలోని మేడేపల్లి గ్రామం వద్ద జనసేన,బిజెపి నాయకులు కలసి వ్యాన్ పట్టుకొని గుట్టు రట్టు చేసిన విషయం తెలిసిందే.కానీ, ఇందులో ఆశ్చర్యకరమైన విషయాలు ఉన్నాయి.లోడ్ చేసుకున్న వ్యాను కంటే ముందు ఉల్లిగడ్డల సూత్రధారి రూట్ క్లియర్ గా ఉందా లేదా అని కారులో ముందు వెళ్తుంటే వ్యాన్ వెనకాల రావటం,ఈ విషయం గమనించిన జనసేన బీజేపీ నాయకులు వెంబడించే సరికి,విషయం తెలుసుకున్న ఆలుగడ్డల సూత్రధారి మేడేపల్లి వద్ద వ్యాన్ ఆపి పంపిణీ కార్యక్రమం మొదలు పెడదామని ప్లాన్ చేశారు.మేడేపల్లి లో ఇదివరకే పంపిణీ కార్యక్రమం పూర్తి కాగా,ఒకవేళ మరలా పంపిణీ చేయాలంటే రెండు టన్నుల ఉల్లిగడ్డలు రెండు టన్నుల ఆలుగడ్డలు అనగా సుమారు 71 బస్తాలను ఒకే గ్రామానికి ఎలా పంచుతారనే విషయం పెద్ద ప్రశ్నగా మారింది.ఈ విషయంపై జనసేన మండల అధ్యక్షులు ఆదినారాయణ వేలేరుపాడు తహశీల్దార్ ను అడగగా,పంపిణీ కార్యక్రమం నాకు తెలియదు అని తహశీల్దార్ సమాచారం ఇచ్చారని తెలిపారు.మండల మెజిస్ట్రేట్ అధికారికి తెలియకుండా పంపకాలు చేసే అధికారులు వీరే కాబోలు. పంపిణీ కార్యక్రమం రవాణా చేయడానికి తెలంగాణ దాటి పక్క మండలం నుంచి వ్యాన్ రావాల్సిన అవసరం ఏముందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.





-4 లో


# కాజులూరులో మంత్రి పర్యటన



కాజులూరు, పెన్ పవర్, ఆగస్టు 2: మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. శుక్రవారం మంత్రి సుభాష్ పలు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా కాజులూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాలలో చదువుకున్న కేత వేణు అనే విద్యార్థిని జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడంతో ఆ యువతని మంత్రి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చే పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు ఆయన అందజేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ మంత్రి సందర్శించారు. స్కూలు ఆవరణలో ఆహ్లాదకర వాతావరణాన్ని ,పచ్చ దనాన్ని చూసి మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మెరిట్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. గత ఏడాది పదో తరగతి ఫలితాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. 96శాతం ఉత్తీర్ణతతో 500 మార్కులు సాధించిన వారిలో 35 మందికి పైగా విద్యార్థులు ఉన్నారన్నారు. ఆ విద్యార్థులందరూ త్వరలో ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులను తయారు చేయడంలో ఉపాధ్యాయులే కీలకమని మంత్రి కొనియాడారు. తమ ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించవలసిన బాధ్యత కూడా తమపై ఉందని మంత్రి అన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై మంత్రి ఆరా తీశారు.మండలంలో వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న బొండాది సత్యనారాయణకు మంత్రి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అన్యం వెంకన్నకు మంత్రి రూ.5000 అందజేశారు.ఇలా మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని, పలువురిని ఆయన పరామర్శిం చారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం పంపన కృష్ణమూర్తి, ఏళ్ల కృష్ణారావు, అన్యం శ్రీరామ్, కోట తాతబ్బాయి, పెంకె అప్పారావు, కళాశాల, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి





● కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి.

**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 2 :**ఆగస్టు 15వ తేదీన కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించతలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 10వ తేదీలోగా పంపించాలని సూచించారు.చిన్నారులు, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని,సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏటా జరుపుకునే తరహాలోనే పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

కాకినాడ నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ,సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా సరిచూసుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పైలెట్ వాహనం,శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్ నెస్ చెక్ చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని,వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు,ఎన్.సి.సి. విభాగాల గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సక్రమంగా ఉండేలా సంబంధిత అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు.ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 6వ తేదీలోగా పంపించాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని, ఇందుకు తగిన సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యుల చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో డీఎఫ్ఓ ఎస్.భరణి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిలిచిపోకుండా చర్యలు

- 3 పేజీ తరువాయి

పలు చోట్ల రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడాన్ని గుర్తించారు. వర్షపు నీరు నిలిచిపోకుండా చూడాలని సూచించారు. టూటౌన్ సాయిబాబా గుడి వద్ద ఉన్న ప్రధాన కల్వర్టును పరిశీలించారు. అలాగే వ్యాపార సముదాయాల నుంచి చెత్త సేకరణ వంటి విషయాలపైనా కమిషర్ ఆరా తీశారు.ఎలా చేపడుతున్నారనే విషయాన్నీ అడిగి తెలుసుకున్నారు.కమిషనర్ వెంట ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్ వైజర్ నాయుడు, శానిటర్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉల్లిగడ్డ అక్రమ రవాణా పై చర్యలు ఉన్నాయా... లేవా?

- 3 పేజీ తరువాయి

స్థానికంగా ఆటోలు,ట్రాక్టర్లుఉన్నాయి కదా అని ప్రజలు అనుమానిస్తున్నారు.వ్యాన్ డ్రైవర్ మాత్రం చిలక పలికినట్టు చింతలపూడికి సరుకు వెళుతుందని నిజాయితీగా చెప్పడం వల్ల ఆ(ల్)లు సూత్రధారులు బయటపడినంత పనైంది. పట్టుబడిన రాత్రి ఓ అధికారి మాత్రం వార్తలు రాయొద్దు అంటూ విలేకరుల ఇళ్ళ చుట్టూ ప్రదక్షణలు చేసినట్టు సమాచారం.పట్టుబడిన వ్యాన్ వెనుక రాజకీయ లుసుగులు ఏమైనా ఉన్నాయేమో అని వరద బాధితులు అనుమానిస్తున్నారు.ఈ విషయం కాస్త జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి దృష్టికి వెళ్లడంతో ఆ(ల్)లు గడ్డల సూత్ర పాత్రధారులకు చమటలు పట్టినట్టు సమాచారం.ఎంత దాచిన డ్రైవర్ పుణ్యాన బయటకు వచ్చింది.విచారణ చేసి వదిలేస్తారా? లేక చర్యలు ఉంటాయా అనేది వేచి చూడాల్సి ఉంది.

## కార్గిల్ విజయ్ దివస్ కు ఆహ్వానం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 2:**సిల్వర్ జూబ్లీ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి రావాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను తాడేపల్లిగూడెం బిజెపి నాయకులు కోరారు. అమరావతి సచివాలయంలో మంత్రిని వారు కలిసారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర బిజెపి ఎక్స్ సర్వీస్ మెన్ కన్వీనర్ టి. భోగేశ్వరావు, తాడేపల్లి గూడెం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట తాతాజీ , నరసాపురం జిల్లా బిజెపి మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ



**రంగంపేట,పెన్ పవర్,ఆగస్ట్ 02:** మండలంలో రంగంపేట గ్రామంలో ఎస్సీ పేటలో ఉన్న మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ను శుక్రవారం ఎన్డీఏ కూటమి నాయకులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం నిర్వాహకులు అందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేస్తారు అలాగే విద్యార్థులు ఆహారాన్ని వేస్ట్ చేయకూడదని సూచించారు.అలాగే నాణ్యమైన భోజన అందించాలని,మెనూ ప్రకారం వంటలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుర్గారావు, ఎన్డీఏ నాయకులు గుప్తా,గారపాటి రాంబాబు,గారపాటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ను కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,ఆగస్టు 2:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిగూడెం రూరల్ మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బృందం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓటమి అనంతరం అధినేత జగన్ తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదుర్కొన్న ఇబ్బందులను అధినేత దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఎర్ర కాలువ వరదకు రైతులకు సంభవించిన నష్టాలను జగన్ కు వివరించారు. రైతులకు, అన్ని వర్గాల వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించాలని జగన్ దిశా నిర్దేశం చేశారు. జగన్ ను కలిసిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి సంపత్ కుమార్, జడ్డు హరిబాబు, వెలిశెట్టి నరేంద్ర కుమార్, ముప్పిడి వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీలు కట్టా రంగబాబు, సూర్పని రామకృష్ణ, పార్టీకి చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

## జంగిల్ కటింగ్ చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది



**వై రామవరం /అడ్డతీగల, పెన్ పవర్,ఆగస్టు 2 :** రాయ పల్లి ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్లలో అడ్డంగా ఉన్న చెట్లను లైన్మెన్ లు శుక్రవారం తొలగించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే ఉద్దేశంతో, విద్యుత్ సరఫరా లో జరిగే అవాంతరాలను తొలగించుటకు అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యుత్తు లైన్లో ఉన్న ఆటంకాలను తొలగించడం జరిగిందని సిబ్బంది తెలిపారు.

## బాధితురాలికి ఆర్థిక, వైద్య సాయం



**రూ.50 వేలు, 6 యూనిట్ల రక్త పెకెట్లు, వైద్యం**

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -2:**ఆచంట నియోజకవర్గం పోడూరు మండలం గుమ్మలూరుకు చెందిన అనారోగ్య బాధితురాలు సాగి శ్రీదేవికి పలు ఆర్గనైజేషన్స్ తరపున పలువురు 50 వేలు నగదు ఆరు యూనిట్ల రక్త ప్యాకెట్లు అందించారు. శ్రీదేవి కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. రక్తహీనత, గర్భాశయ అనారోగ్య సమస్య సమస్యతో బాధపడుతుంది సమస్యతో బాధపడుతుంది. శ్రీదేవికి వైద్యసాయం నిమిత్తం వసుధ ఫౌండేషన్ ద్వారా రూ 20,000 ఆర్థిక సాయాన్ని ఆ సంస్థ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అందించిన చెక్కును పాలకొల్లు క్షత్రియ పరిషత్ ఉపాధ్యక్షులు చేకూరి సూరిబాబు శుక్రవారం ఏరియా కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, స్థానిక నాయకులు ఆమె నివాసంలో అందజేశారు. బాధితురాలు అనారోగ్య 0 పరిస్థితిని బుద్ధరాజు ద్వారా తెలుసుకున్న పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు క్లబ్ తరపున రూ.15000, పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు, ఆడిటర్ కలిదిండి రామరాజు రూ. 5 వేలు, జిన్నూరు కు చెందిన ఆధ్యాత్మికవేత్త సద్గురు శ్రీ నాన్న భక్తుడు ఒకరు బాధితురాలికి రూ. 10 వేలు, జిన్నూరుకు చెందిన రైస్ మిల్లర్ పెనుమత్స రామచంద్రరాజు రూ.5 వేలు, పాలకొల్లు వాలంటరీ బ్లడ్ బ్యాంక్ అధినేత ముచ్చర్ల వెంకట సత్యనారాయణ రూ. 9000 విలువైన 6 యూనిట్ల రక్తం ప్యాకెట్లు అందించారు. . పాలకొల్లులోని న్యూ లైఫ్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ లక్ష్మీపతి రాజు, ఆసుపత్రి మేనేజ్మెంట్ బాధితురాలు శ్రీదేవికి మెరుగైన వైద్యం అందజేసి ఆమె త్వరగా కోలుకునేలా సహకరించారు. ప్రస్తుతం శ్రీదేవి అనారోగ్యం నుండి క్రమంగా కోలుకుంటున్నారు. ఆమెకు గర్భశయ అనారోగ్య సమస్యకు కూడా వసుధ ఫౌండేషన్ ద్వారా వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఫౌండేషన్ ఏరియా కన్వీనర్ బుద్ధరాజు తెలిపారు. ఈ సందర్భంగా వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు, ఇతర దాతలకు బాధితురాలు శ్రీదేవి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు క్షత్రియ పరిషత్ ఉపాధ్యక్షుడు చేకూరి సూరిబాబు, వసుధ ఫౌండేషన్ ఏరియా కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కె. వెంకటపతి వర్మ, స్థానిక నాయకులు ఆర్ వెంకట్రామరాజు , ఆర్ వి ఎస్ నారాయణరాజు, దొంగ సూర్యప్రసాద్, అల్లూరి వెంకట కృష్ణంరాజు, ఆర్ వి వి సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూరంపాలెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత

● 350 క్యూసెక్కుల నీరు విడుదల

**గంగవరం ,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ,ఆగస్టు 2:**మండలంలో అర్ధరాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు పలుకొండ వాగులు ఉధృతంగా ప్రవహించాయి. సూరంపాలెం రిజర్వాయర్ 105 చదరపు అడుగులు ఎఫ్ ఆర్ ఎల్ స్థాయిని మించి వరద నీరు ప్రాజెక్టులోకి చేరడంతో ప్రాజెక్టులోని ఒక గేటు ఎత్తి సుమారు 350 క్యూసిక్కుల నీటిని బురద కాలువ పైకి వదిలివేశారు .అర్ధరాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు కొండవాగులు ఉధృతి ఎక్కువగా ఉన్నాయి. మండల సరిహద్దులో గల పెద్దేరు వాగు,



నెల్లిపూడి లో గల కొండ కాల్వ ఉధృతంగా ప్రవహించాయి.

## ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించండి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 2:**ఏలూరు కాలువలో నీటిమట్టం తగ్గించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఇరిగేషన్ ఎస్ఇని కోరారు.

తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం, కొత్తూరు, ఆరుగొలను గ్రామాల ఆయకట్టు వర్షపు నీటితో నేటికీ ముంపులో ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందించి ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ ఎస్సీ ని కోరారు . ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నవాబుపాలెం సర్పంచ్ మద్దుకూరి ధనరాజు, కృష్ణయ్యపాలెం సర్పంచ్ బేతపూడి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాదుతో కలిసి రైతులు వారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అవతల గట్టున రైల్వే ట్రాక్, ఇవతల ఏలూరు కెనాల్ నీటిమట్టం ఎక్కువగా ఉండటం వల్ల వర్షపు నీరు చేలలోంచి బయటకు వెళ్లడం లేదని తెలిపారు . దీనివల్ల 20 రోజులుగా పంట నీటిమునక లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ స్పందిస్తూ ఎప్పుడు వర్షాలు కురిసిన ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందని దీనిపై శాశ్వత చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు వేయాలని అధికారుల ను ఆయన ఆదేశించారు.

## నేడు ఉచిత హెూమియో వైద్య శిబిరం



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, ఆగస్ట్ 2 :** సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో ఈనెల మూడవ తేదీన ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ మాట్లాడుతూ శ్రీశారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మానవతా ఆరోగ్య కేంద్రం సంచార వైద్య సేవా బృందం పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ శిబిరంలో రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ నెలా మొదటి, మూడవ శనివారం నిర్వహించే ఈ శిబిరంలో ఫిట్స్, చిన్నపిల్లల్లో మందబుద్ధి, మాటలు లేకపోవడం, మానసిక సమస్యలు, ఆస్తమా, బ్రెయిన్ సమస్యలు, పక్షవాతం, నిద్ర పట్టకపోవడం, కీళ్లవాతం, గుండె సంబంధిత సమస్యలు, ఫైల్స్, ఫిస్టులా, సొరియాసిస్, డెంగ్యూ ఫీవర్స్, స్త్రీల సమస్యలను ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు నువ్వుల బాబ్జి, సూర్యచంద్రరావు, తోటకూర సాంబశివరావు, రాంబాబు, తేలుగుంట్ల నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఊటలెక్కిన గ్రామాలు



**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 2 :** గత నెల రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలో పలు గ్రామాలు ఊటలు ఎక్కాయని గ్రామస్తులు తెలిపారు.

మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాలు ఊటలు ఎక్కడంతో ప్రజలు తీవ్ర పందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మండలంలో దేవరమడుగుల, చవిటి దిబ్బలు, పనసల పాలెం, పి.ఎర్రగొండ,రాచపాలెం,వై రామవరం,యార్లగడ్డ గ్రామాలలో ఊటలు ఎక్కాయిని, ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే బురదలోనే నడవ వలసిన పరిస్థితులు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల గ్రామాలలో అపారిశుద్యం తాండవించే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఊటలెక్కిన గ్రామాలలో నీరు త్వరగా పోయే విధంగా చర్యలు తీసుకోగలరు అని ప్రజలు కోరుతున్నారు.

## జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలి

● ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సత్యసాయి



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 2 :** ప్రైవేట్ విద్యాసంస్థల్లో పీజీ చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ పథకాన్ని రద్దు చేస్తూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సత్యసాయి అన్నారు. ఈ మేరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకినాడ నగర శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సత్యసాయి మాట్లాడుతూ డిగ్రీ పూర్తిచేసుకుని ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎదురుచూస్తున్న విద్యార్థుల సంఖ్య లక్షల్లో ఉంటే రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలల్లో పీజీ సీట్లు వేలలో మాత్రమే ఉన్నాయన్నారు. అనేకమంది విద్యార్థులు ప్రభుత్వ పీజీ కళాశాలల్లో చదువుకుందామన్నా సరే సీట్లు లేని పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందన్నారు. ప్రభుత్వ పీజీ కళాశాలల్లో సీట్లు దొరకని తప్పని పరిస్థితుల్లో అనేక మంది విద్యార్థులు ప్రైవేట్ పీజీ కళాశాలల్లో చదువుకోవాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ జీవోను రద్దుచేసి పేద విద్యార్థులకు న్యాయం చేసి అండగా నిలవాలని ఆయన కోరారు.

## ఖరీఫ్ పంట నమోదుపై శిక్షణా కార్యక్రమం





**కాజులూరు, పెన్ పవర్, ఆగస్టు 2:** ఖరీఫ్ 2024 పంటకు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారి వి అశోక్ ఆధ్వర్యంలో వి అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని పలు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో అశోక్ మాట్లాడుతూ మండలములోని ప్రతి రైతు తమ సాగు సమాచారం తెలుసుకునేందుకు ఈ -పంట యాప్ ను నమోదు చేసుకోవాలని సూచించారు. యాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే పథకాలు చేరతాయని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో పంట నమోదుకు రైతులు సంప్రదించాలని పేర్కొన్నారు. పంట నమోదులో ఎటువంటి తప్పిదాలు జరగకుండా వ్యవసాయ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి




**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 2 :** శ్రీకాకుళం జిల్లా నందిగాం సంక్షేమ గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ చదువుతున్న అక్షిత అనే అమ్మాయి మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( విజృంభణ ) ఆధ్వర్యంలో జగ్గంపేటలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ అక్షిత మృతిపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, అక్షిత మృతదేహాన్ని తన తల్లిదండ్రులకు అప్పచెప్పకుండా, చనిపోయిన స్థలం నుంచి తల్లిదండ్రులు వచ్చే వరకు ఉంచకుండా, మొఖం కూడా చూపించ కుండా పోస్టుమార్టం కోసం హడావిడిగా తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాత్రి సమయంలో పోస్ట్ మార్టం చేయడం వల్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాం. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని చట్టాలు వచ్చినా ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో కాలేజీల్లో, గురుకుల పాఠశాలలో, సంక్షేమ హాస్టల్లో జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రివర్యులు స్పందించి, విచారణ చేపట్టి, నందిగాం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుని, విద్యార్థిని కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి కానుక టు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభం.





**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు2:** మండలంలో ఇందుకూరుపేట గ్రామం స్థానిక రామాలయం గుడి వద్ద విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరలక్ష్మి కానుక టు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభించారు. దేవీపట్నం మండలంలో పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు వచ్చి రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు5వ తేదీ వరకు జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

# మాది రైతు సంక్షేమ ప్రభుత్వం.





● కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్.

**ఆలమూరు, పెన్ పవర్, ఆగస్టు 02:**రైతులకు అండదండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం అనుక్షణం తపించే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారంలో శుక్రవారం గోదావరి వరదల ప్రభావంతో ఇబ్బందుల పాలైన పశు పోషకులకు పశువుల దాణా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న పశుపోషకులకు ఈ దాణా పంపిణీ కార్యక్రమం ఎంతగానో సహాయం అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా గడవకముందే హామీల అమలులో ముందుందన్నారు వరద ప్రభావిత ప్రాంతాల్లో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు పర్యటించారని ఆ సందర్భంగా మూలస్థానంలో రైతులు పడుతున్న ఇబ్బందులు పరిశీలించి ఈ పశువుల దాణా పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారని ఆ మేరకు ఈరోజు అధికారులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. పింఛన్ల పంపిణీ దగ్గర నుంచి ప్రతి కార్యక్రమము కూడా పేద ప్రజల అభ్యున్నతి కోసమే తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.మూలస్థాన అగ్రహారం గ్రామంలో సుమారు 165 మంది రైతులకు దాణా కిట్లను అందజేసినట్లు బండారు శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. ఎల్. అనిత, సలాది జేపీ, సర్పంచ్ లంకా వరప్రసాద్, సూరపురెడ్డి సత్య సంగీత సుభాష్, నాగిరెడ్డి మహేష్, తమ్మన భాస్కరరావు, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి మహేష్, గానుగుల చిన్న, కొత్తపల్లి నగేష్, సోము శ్రీను, జాంప్రోలు నాగేశ్వరరావు, పశు వైద్యులు విజయబాబు,వినోద్, జాన్, రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువులకు ఆరోగ్యకరం-డాక్టర్ .ఎన్ సౌజన్య







**కాజులూరు, పెన్ పవర్, ఆగస్టు 2:** తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వడం వలన పిల్లలకు ఎంతో ఆరోగ్య కరంగా ఎదుగుతారని డాక్టర్ ఎన్ సౌజన్య అన్నారు. శుక్రవారం ఆర్య వాటం పంచాయతీ కార్యాలయంలో తాళ్లరేవు సిడిపిఓ మాధవి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొల్లపాలెం పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎన్ సౌజన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి తమ బిడ్డలకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు. తల్లిపాలు శిశువులకు ఎంతో సురక్షితం అన్నారు. తల్లి పాలు తాగడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారు అన్నారు. తల్లిపాలు తాగేవారికి సమతుల్యత పోషకాలు అందుతాయని ఆమె వివరించారు. అంతేకాక కావలసిన విటమిన్స్ కూడా తల్లిపాల నుండే అందుతా యని ఆమె సూచించారు. హల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి, బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంచుతోందన్నారు. ప్రసవం అనంతరం అరగంట వ్యవధిలో తల్లి చనుబాలు ఇవ్వడంతో పాల ఉత్పత్తి పెరుగుతుందని డాక్టర్ సౌజన్య అన్నారు.అలాగే జగన్నాథగిరి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారస కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ కొప్పన లక్ష్మి హాజరయ్యారు. గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్,సి డి పి ఓ, సూపర్ వైజర్ ఎస్.బి. మాణి క్యాంబ, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది , గర్భిణీలు,తదితరులు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల మాదిగల హక్కుల పోరాటం ఫలించింది.





**ఆనంద డోలికల్లో సంబరాలు, ర్యాలీలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 2:** మూడు దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న హక్కుల పోరాటం చివరకు ఫలించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతారపు రాజు అన్నారు. ఎస్సీ ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను స్వాగతిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణకు సుముఖత ప్రకటించడంతో ఏలేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ శ్రేణులు పలు గ్రామాల్లో ఆనంద డోలికల్లో మునిగితేలాయి. గ్రామాల్లో సంబరాలు జరుపుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించాయి. లింగంపర్తి గ్రామం నుండి బయలుదేరిన ర్యాలీ గురువారం రాత్రి స్థానిక నాలుగు రోడ్ల కూడలి బాలాజీ చౌక్ సెంటర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతారపు రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం సుమారుగా 30 సంవత్సరాల నుండి మాదిగల హక్కుల కోసం పోరాటం చేస్తూ దీనికి సంబంధించి సుప్రీంకోర్టులో ఏడుగురు జడ్జీల ధర్మాసనం వర్గీకరణ అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటం మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగాలకు ఈ విజయం అంకితమని అన్యాయంపై న్యాయం ఎప్పుడూ గెలుస్తాదని ఈ పోరాటం రుజువు చేసింది అన్నారు. మనం చేసే పనిలో ధర్మముంటే ఆ ధర్మమే మనలను గెలిపిస్తుంది అన్నారు. అంతటి చారిత్రక తీర్పుకు సహకరించిన భారత ప్రధాని మోడీ, గతంలో వర్గీకరణ చేసి మాదిగ జాతికి న్యాయం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి ఘన విజయం అందించిన మందకృష్ణ మాదిగ కోటి మంది మాదిగల జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడుగా జాతి ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఎఫ్ నాయకులు తాతపూడి వెంకటేష్ , రాచర్ల అప్పారావు , ఎమ్మార్పీఎస్ నాయకుడు కాకడ నాగేశ్వరావు, కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, మసిరపు నాగేశ్వరరావు, ఎరుకుల సంఘం నాయకుడు కౌన్సిలర్ పెంద్ర శ్రీను , వంగలపూడి నాగబాబు, చలగాల మన్నియ్య , శ్రీమంతుల శ్రీను, కొల్లి ఏసుబాబు, లింగంపర్తి బాబు జగజీవ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య మన తెలుగు వారు కావటం ఎంతో గర్వకారణం




● ఆదిత్య మహిళా కళాశాల ప్రిన్సిపల్ కె. కరుణ

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 2 :**స్థానిక ఆదిత్య మహిళా కళాశాలలో జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య జయంతిని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కరుణ మాట్లాడుతూ మన భారత జాతీయ జెండా సృష్టికర్త అయిన పింగళి వెంకయ్య మన తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ పింగళి వెంకయ్య 1876 ఆగస్టు 2న మచిలీపట్నం సమీపంలో జన్మించారని,ఒక జాతికీ, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికీ ఒక పతాకం అవసరమన్న గొప్ప వాస్తవం వెంకయ్యకి 1906 లోనే కలిగిందని 1916 నుంచి 1921 వరకు ఎంతో పరిశోధన చేసి 30 దేశాల పతాకాలను అతను సేకరించారు. 1918 సంవత్సరం మొదలు, 1921 వరకు జరిగిన కాంగ్రెస్ సమావేశాలలో వెంకయ్య జెండా ప్రస్తావన తీసుకువస్తూనే ఉన్నారు. ఆఖరికి కాకినాడ కాంగ్రెస్ సమావేశాలు జరుగుతున్నప్పుడు (1921 మార్చి 31) తొలిసారి అతని ఆశ నెరవేరిందని అంతకు ముందు కలకత్తా సమావేశాల సందర్భంగా ఒక పతాకం తయారయిందని. దానిని ఆ నగరంలో బగాన్ పార్సీ పార్కు దగ్గర ఎగురవేశారని అన్నారు.

మహాత్మా గాంధీ యొక్క అహింసా స్వాతంత్ర్య ఉద్యమానికి మన వెంకయ్య రూపొందించిన జెండా ప్రమాణంగా మారిందని తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి .నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం మంచి సంప్రదాయాన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. సురేఖ,కె.నవ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 2:**ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా తాళ్ళపూడిలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి శాకాంబరి అలంకరణ చేయడం జరిగిందని ఆలయ అర్చకులు శివ ప్రసాద్ శర్మ తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఆలయ నిర్వాహకులు నీలి సూర్యనారాయణ మాట్లాడుతూ శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని అన్నారు.

## నేడు ఏలేశ్వరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్ట్ 2:** మండల పరిధిలో గల గ్రామాలతో పాటు, ఏలేశ్వరం పట్టణంలో విద్యుత్ సరఫరా లో శనివారం అంతరాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రత్నాలరావు శుక్రవారం ప్రకటించారు. ఏలేశ్వరం సబ్ స్టేషన్ లో ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో గల నర్సీపట్నం రోడ్, లింగంపర్తి రోడ్, కాలేజీ (వై.ఆర్.సి) రోడ్, తోట వీధి, మార్కెట్ ఏరియా, శివాలయం ఏరియా, వాగువారి వీధి, హై స్కూల్ ఏరియా, షిర్డీ నగర్, యర్రవరం రోడ్ (బాలాజీ చౌక్ నుంచి గొల్లాజీ రావు పెట్రోల్ బంక్), అలాగే మండల పరిధిలో లింగంపర్తి, భద్రవరం, సి. రాయవరం, రమణయ్యపేట , జి.వి.పాలెం, ఇ.ఎల్.పురం, జె.అన్నవరం, కిమ్మూరు తదితర గ్రామాలకు విద్యుత్ నిలిపివేయబడును అని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించవలసినది రత్నాలరావు కోరారు.

## వరి పంటలను పరిశీలించిన డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి...

కాశీ విశ్వనాథ్ చౌదరి



**దేవిపట్నం,పెన్ పవర్,ఆగస్ట్2:** మండలం లో వ్యవసాయశాఖ ద్వారా 90% రాయితీ పైన విత్తనాలు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ విత్తనములు మొలక శాతం 95 శాతం ఉంది. జూలై ఆఖరు వారం లో ఉడ్చిన 1318 రకం శరభవరం,రవిలంక, ఇందుకూరుపేట లో పరిశీలించడం జరిగింది. వర్షాలు మరియు మబ్బులు తో కూడిన వాతావరణం ఉండడం వల్ల 1318 రకం తేరుకుని పిలకలు పెట్టడానికి ఆలస్యం అవుతుంది అని సహాయ వ్యవసాయ సంచాలకులు కాశీ విశ్వనాథ్ చౌదరి తెలియజేసారు.మొక్క తేరుకున్న తర్వాత బూస్టర్ డోస్ 20కేజీ యూరియా లేదా నీటి లో కరిగే 19-19-19 ఏకరాకి 1కేజీ చొప్పున వాడాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో టిడిపి పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ,టీడీపీ పార్టీ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కీర్తి గంగరాజు, రైతులు సిహెచ్.వీరశివాజి, బురమ్మ.సంకురమ్మ వ్యవసాయ అధికారి,ఏఈఓ, అగ్రికల్చర్ అసిస్టెంట్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# నారాయణ ఈటెక్నో- ఒలింపియాడ్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెర్మని వేడుకలు





● ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎఫ్ఓ ఎస్ భరణి

**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 2 :**స్థానిక రామారావుపేట నారాయణ ఈటెక్నో- ఒలింపియాడ్ పాఠశాలలో శుక్రవారం జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్స్ యొక్క ఫలితాలను శుక్రవారం వెల్లడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్ భరణి, గౌరవ అతిథిగా విచ్చేసిన స్టేట్ పి.డి ,పి.ఇ.టి అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ జార్జి, విశిష్ట అతిథులుగా ఏజీఎం రాఘవేంద్రరావు ,జోనల్ కోఆర్డినేటర్ సుంకర మూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ షర్మిల,ఇ- కిడ్స్ జోనల్ కోఆర్డినేటర్ సఫూరా,ఆర్.ఎస్.టి రాధాకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి భరణి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థి స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే నాయకులుగా విద్యార్థి దశ నుండే ఆసక్తి చూపించాలని పేర్కొన్నారు .గౌరవ అతిధి జార్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక క్రీడా కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని వివరించారు. ఎలక్షన్స్ లో నియమితులైన వివిధ విభాగాల విద్యార్థి నాయకులను ఏజీఎం రాఘవేంద్రరావు,జోనల్ కోఆర్డినేటర్ సుంకర మూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ షర్మిల, ఇ- కిడ్స్ జోనల్ కోఆర్డినేటర్ సఫూరా ఉపాధ్యాయులు బ్యాడ్జిలతో సత్కరించారు. తదనంతరం విద్యార్థి నాయకులు అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సాఫ్ట్ స్కిల్స్ మెంటర్ పద్మలత వ్యవహరించారు.

## గణిత శాస్త్ర విభాగంలో పీహెచ్డీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు అందుకున్న టి కుసుమ



**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 2** :జేఎన్టీయూకే నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.కుసుమ సిద్ధాంత వ్యాసం " వేరియస్ ఫిక్స్డ్ పాయింట్ రిజల్ట్స్ ఇన్ మెట్రిక్ స్పేస్ , పి – మెట్రిక్ , అండ్ బి – మెట్రిక్ విత్ సమ్ అప్లికేషన్స్ " జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్డి ' డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ' అవార్డు మ్యాథమెటిక్స్ విభాగంలో లభించినది .టి.కుసుమ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్ యుకె యూనివర్శిటీ ఇన్ఛార్జి రిజిస్ట్రార్ మేథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా.వి.రవీంద్రనాథ్, కాకినాడలోని ఐడియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ మ్యాథమెటిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఏ. శ్రీరామ మూర్తిల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు .

## వరద సహాయం కోరుతూ..........



**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 2:**వరద సహాయం కోరుతూ ఎటపాక మండల పరిధిలోగల గన్నవరం లో నిరసన కార్యక్రమం, చేపట్టిన
ఎంపీటీసీ కంటె రాజు
, సర్పంచ్ గడం భద్రమ్మ ,ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ (శైలజ) ,గ్రామస్థులు మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల ప్రతి ఏటా మా గన్నవరం గ్రామం ముంపునకు గురవుతుందని దీంతో బిక్కు బిక్కు మంటూ వరద భయంతో పునరావాసం లో ఉండడంతో దారులు లేక పనుల లేక పోవడంతో ఇంటివద్దనే ఉంటున్నామ్మన్నారు. పొలాలు గోదావరి ముంపునకు గుర్వవ్వడంతో 4నెలల వరకు రైతులు పంటలు వెయ్యడానికి వీలులేదు. రైతు పైనే ఆధార పడి ఇక్కడ గ్రామస్తులు జీవిస్తున్నారని, ఇప్పుడు రైతు పని లేనప్పుడు రైతు కూలీలు పనులు లేక పస్తులుండవల్సి వస్తుందన్నారు. చుట్టూ పక్కల మండలాల వారికి వరద ముంపు గురికాని వారికి కూడి వరద సహాయం 3వేల రూపాయలతో పాటు, 25 కేజీల బియ్యం అందించారని, మా మండలంలో మా గ్రామం చుట్టూ నీరు చేరి పంటలు వేయలేని మాక కూడా వరద సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఇదే విషయం మా గ్రామానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ కి కూడా పలమార్లు తెలిపామని , వరదలలో ఇళ్ళు మునిగి బస్టాండ్ లో వుంటున్న పల్లె కారులకు టార్పాలిన్ లు ఇవ్వాలని .వరద సహాయం బియ్యం, నిత్యావసర వస్తువులు3000వేల రూపాయలు గ్రామ పంచాయతీ లోని వారందరికీ ఇచ్చేంతవరకు ,ఎన్ని రోజులైనా ఇక్కడే వుండి మా ఆవేదన, నిరసన తెలుపుతామని వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు ను హర్షం తెలుపుతూ పాలాభిషేకం......



**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 2 :**ఎస్సీ వర్గీకరణ కు సుప్రీం కోర్టు తీర్పు ను సంతోషం వ్యక్తం చేస్తు ఎటపాక మండలం గన్నవరం ఎస్సీ కాలనీలో ఏసుపాక వెంకట్ ఆధ్వర్యంలో
సర్పంచ్ గడ్డం భద్రమ్మ చేతుల మీదగా పాలాభిషేకం చేశారు . ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 30ఏళ్ల మందకృష్ణ మాదిగ ఉద్యమం ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో నందిపాటీ కామేశ్వర రావు,
, ప్రవీణ్, పిడియాల ప్రవీణ్, ఎసుపాక సత్యనారాయణ, పెదబాబు, మోదుగు బాబు, శ్రీకాంత్, శ్రీను, వీర వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 2:**ఎన్నో ఆశలతో చదువుకునేందుకు వచ్చిన విద్యార్థులకు కనీస మౌలిక వసతులు, పుస్తకాలు అందించి రాబోయే రోజుల్లో వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సానుకూల దృక్పథంతో విద్యాభ్యాసం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. వారు ఏ లక్ష్యాలతో విద్యాభ్యాసం ప్రారంభించారనే విషయాన్ని తరచు గుర్తు చేసుకోవాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు గాలికి ఒదిలి ఆర్భాటాలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. విద్యార్థులకు మీ మామయ్యను అంటూ మాయ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు భవిష్యత్తు కల్పించడంలో అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంలో వెనకాడ లేదని, అదేవిధంగా అన్ని రకాలుగా విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, కూటమి నాయకులు వర్తనపల్లి కాశీ, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల ఉద్యమాని నిలబెట్టిన మందకృష్ణ మాదిగ సంకల్పానికి ఇదే నిదర్శనం....





**–ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం.**

**ఎటపాక ,పెన్ పవర్, ఆగస్టు 2:**ఎటపాక మండల పరిధిలోగల నెల్లిపాక గ్రామంలో అగ్నిపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధమే అని భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ నెల్లిపాక కూడలిలో ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసిన అనంతరం మందకృష్ణ మాదిగకి, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో...గద్దల.రమణయ్య లు పాల్గొని మాట్లాడుతూ....
ఈరోజు భారత రాజ్యాంగం నిజంగా అమలులోకి వచ్చిన రోజుగా మేము భావిస్తా ఉన్నామని. 30 ఏళ్ల ఈ సుదీర్ఘమైనటువంటి పోరాటంలో ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగానే ఈనాడు సామాజిక యుద్ధ రంగంలో ధర్మమే గెలిచి వచ్చినట్టుగాఈతీర్పు కనబడుతున్నదని. అదేవిధంగా మూడు దశాబ్దాల సామాజిక న్యాయ పోరాటంలో జాతి కోసం, జాతి భవిష్యత్తు కోసం, జాతి ఆత్మగౌరవం కోసం, జాతి అస్తిత్వం కోసం సామాజిక ఉద్యమాల సూర్యుడు, నవ యుగ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పని చేసిన మామూలు కార్యకర్త నుంచి మొదలుకొని నేడు రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకుల వరకు ఎదిగిన ప్రతి ప్రతి ఒక్కరికి ముఖ్యంగా జాతి కోసం జాతి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కుటుంబాలను సైతం వదులుకొని జీవితాలనే త్యాగం చేసినటువంటి అమరుల త్యాగ ఫలితమే ఈనాడు వచ్చిన ఈ తీర్పుఅని,మూడు దశాబ్దాలలో ఎన్నో నిర్బంధాలు, ఎన్నో అక్రమ అరెస్టులు, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ఎన్నో ఎదురైన పట్టిన పట్టు విడవకుండా ఎన్ని రోజులకైనా న్యాయమే గెలుస్తుందని, అధర్మ ఓడిపోతుంది ధర్మమే గెలుస్తుంది అన్నమాట మంద కృష్ణ మాదిగ సాధించి చేయించి చూయించారని.
ఇది ఆయనకే సాధ్యం ఆయన సామాజిక ఉద్యమానికే సాధ్యం అని యావత్ మాదిగ జాతి మందకృష్ణ మాదిగ కి రుణపడి ఉంటుందని, సుప్రీంకోర్టు ద్వారా మాదిగల ఆకాంక్ష లక్ష్యాన్ని నెరవేసేందుకు సహకరించిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందా. శ్రీనివాసరావు,రాయల.
ఈశ్వర్,మందా.సుబ్బు,గద్దల.ప్రవీణ్,
గొడ్ల.తిరుపతి,మందా.వీరబాబు,పింగిలి.వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన మద్యం ధ్వంసం





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 2 :** పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం, నాటుసారాలను శుక్రవారం ధ్వంసం చేశారు. 258 కేసులకు సంబంధించి రూ.14,50,947 విలువైన మద్యం, నాటుసారాలను స్థానిక పోలీస్ క్వార్టర్స్ లో పోలీసులు, ఎస్ఈబీ అధికారులు సంయుక్తంగా ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎ.ఎస్.దొర, పెద్దాపురం డీఎస్పీ కె. లతాకుమారి, సామర్లకోట, జగ్గంపేట సిఐలు అంకబాబు, లక్ష్మణరావు, పెద్దాపురం, గండేపల్లి ఎస్ఐలు వెలుగుల సురేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం సిఐగా క్రాంతికుమార్



**పెద్దాపురం, పెన్ పవర్,ఆగస్ట్ 2 :** పెద్దాపురం సర్కిల్ ఇనస్పెక్టర్ గా టి. క్రాంతికుమార్ ను నియమిస్తూ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ సిఐగా పనిచేస్తున్న వై. రవికుమార్ స్థానంలో క్రాంతి కుమార్ ను ఇక్కడ నియమించారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సర్కిల్ ఇనస్పెక్టర్ గా పనిచేస్తున్న క్రాంతికుమార్ త్వరలో పెద్దాపురం సిఐగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# అసమాన సేవలతో రెడ్ క్రాస్ కు జాతీయ స్థాయి గుర్తింపు మనకు గర్వకారణం

● బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు



**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 2 :**మన కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ తన నిరుపమానమయిన సేవలతో జాతీయ స్థాయి గుర్తింపు పొందడం గర్వ కారణమని పూజ్య గురువులు బ్రహ్మశ్రీ డా.చాగంటి కోటేశ్వర రావు ప్రస్తుతించారు.రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న వాత్సల్య వృద్ధాశ్రమం,వికలాంగ బాలుర పాఠశాల,తలసీమియా సేవా కేంద్రం బ్లడ్ బ్యాంక్,ఐ బ్యాంక్ తదితర సేవా కార్యక్రమాలను సందర్శించిన చాగంటి కోటేశ్వరరావు రెడ్ క్రాస్ నిర్వాహకులను సిబ్బందిని ఉద్దేశించి సందేశం ఇచ్చారు . అకుంఠిత సేవా భావంతో చైర్మన్
వైడి రామారావు సారధ్యంలో కలెక్టర్ నేతృత్వంలో మన రెడ్ క్రాస్ ఎంతోమంది జీవితాలకు తన సేవల ద్వారా భరోసాని కల్పిస్తుందని ఎన్నో రకాల సేవలను అందిస్తూ ఈ సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా యజ్ఞం లో పాలుపంచుకుంటున్న వారందరికీ హృదయ పూర్వకంగా అభినందనలు తెలియ చేసారు . చైర్మన్ వైడి రామారావు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి రెడ్ క్రాస్ ని సందర్శించి , తమ ఆశీస్సులను అందచేసి , సేవా కార్యక్రమాలను కొనియాడిన చాగంటి కోటేశ్వరరావుకి రెడ్ క్రాస్ తరపున కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కే శివ కుమార్ , కోశాధి కారి ప్రసాద్ బాబు కార్యవర్గ సభ్యులు బాదం బాల కృష్ణ , చంద్ర శేఖర్ , ఆకెళ్ళ శాస్త్రి , యం. విశ్వేశ్వర రావు వైద్యాధికారులు డా ఎస్.వి.రావు ,డా.దుర్గ రాజు, డా . పరాశర, డా.రామ కృష్ణ , డా.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## తెలుగు జాతి కీర్తి పింగళి వెంకయ్య

డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు



**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 2 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య 148 వ జయంతి ఉత్సవాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. మన జాతీయ పతాకం మువ్వన్నెల జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 1876 ఆగస్టు 2 న జన్మించిన పింగళి వెంకయ్య భారతీయులకు ఒక ప్రత్యేక జెండా ఉండాలని ఇందుకోసం" భారతదేశానికి ఒక పతాకం" అనే గ్రంథాన్ని 1916లో రచించి అందులో 30 రకాల నమూనాలను రూపొందించారు. నాటి భారత జాతీయ కాంగ్రెస్ నాయకుల సూచనల ప్రకారం కాషాయం తెలుపు ఆకుపచ్చ రంగులతో మధ్యలో రాట్నం గుర్తు తో తయారుచేసిన ఈ పతాకాన్ని తొలుత 1921 విజయవాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో మహాత్మాగాంధీ ఎగరవేశారు. స్వాతంత్ర్యానంతరం రాట్నం స్థానంలో అశోక చక్రాన్ని చేర్చడం జరిగిందని,ఇటువంటి మహోన్నత వ్యక్తి ఆంధ్రుడు కావడం మన అదృష్టమని, తెలుగుజాతి కీర్తి శ్రీ పింగళి వెంకయ్య అని తెలిపారు. ఇటువంటి మహనీయుల గురించి అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన
ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,ఐ.గౌరీ ప్రియ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు అమృతం



**రంగంపేట,పెన్ పవర్, ఆగస్ట్ 02:**తల్లిపాలు మాత్రమే శిశువు ఎదిగేందుకు అన్ని పోషకాలు సమకూర్చేవి అని రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ బి.వేణు శ్రీలక్ష్మి సూచించారు. మండలంలోని చంద్రేడు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆమె పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత గర్భిణులు, బాలింతలకు వివరించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. గర్భిణీలు కాన్పు తర్వాత రెండు,మూడు గంటల్లో లోపు తప్పనిసరిగా తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని,బిడ్డకు కనీసం ఆరు నెలల పాటు తల్లిపాలు అందించాలని వైద్య అధికారిణి డా.బి.వేణు శ్రీలక్ష్మి సూచించారు. అనంతరం అదే గ్రామంలో జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనశాల,వంటశాల,పాఠశాల పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలని,చిన్న వయసు నుండి చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్ర పరుచుకోవడం అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పీ.హెచ్.యన్ యల్. గంగభవాని, ఎంపిహెచ్ఎ జి.సూర్య ప్రకాశరావు, ఎం.యల్.హెచ్.పి కె. హంపి ప్రకాశిక, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు టార్బల్, దోమ తెరలు అందజేయాలి



**వి.ఆర్.పురం పెన్,పవర్.ఆగస్టు 2:**మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయితీ పరిధిలోని సున్నవారిగూడెం,కన్నాయగుడెం,గుండుగూడెం,చిం తరేవుపల్లి,ప్రత్తిపాక,తుష్టి వారిగూడెం,తదితర గ్రామాలలో గోదావరి వరదలు రావడంతో అనేక గ్రామాలు నీటిలోమునిగి ఉన్నా ఇంతవరకు గ్రామాల వరద బాధితులకు టార్బల్ దోమతెరలు అందచేయలేదు.అంటూ వైసిపి నాయకులు ఆరోపిస్కునారు.గత ప్రభుత్వంహయాంలోవరదలు గృహలు పట్టిన,పట్టకపోయినా నిత్యవసర సరుకులుతో పాటు టార్బల్,ప్రతి ఒక్క కుటుంబానికి అందించడం జరిగిందని ఒకప్రకనలో మీడియాకు తెలిపారు.టిడిపి హయాంలో టార్బల్,నిత్యవసర వస్తువులు సకాలంలో అందించలేదని వైసిపి నాయకులువిమర్శంచారు.
ఇకనైనా అధికారులు వరద బాధితులకు టార్బల్, నిత్యావసర సరుకులు అందజేయాలని కోరారు.
ఈ సమావేశంలో సర్పంచ్ పిట్టా రామారావు, కోటం జయరాజు,గూటాల ముత్యాలరావు,కోట్ల సత్యనారాయణ,ముత్యాల మురళీకృష్ణ, ముత్యాల వెంకన్న,బాగుల మరిడి వెంకటరమణ, గూటాల నవీన్,కోటిపల్లి దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

- పెరుమదంలోఅట్టహాసంగా తల్లిపాల వారోత్సవాలు



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -2:**తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని పెనుమదం సర్పంచి తానేటి బాబురావు అన్నారు శుక్రవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తల ఆద్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంపొందించి రోగాలు రాకుండా నివారిస్తుంది అన్నారు. ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పుడు నుండి తల్లి అందించే పాలు జీవితకాలం ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాల ప్రాముఖ్యతను వివరించేలా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని వివరించారు. టిడిపి పార్టీ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డ ఆరోగ్య సంరక్షణకు దోహదపడుతుందని వివరించారు.. ప్రతి తల్లి బిడ్డకు పూర్తిస్థాయిలో పాలను అందించడం మంచిది అని వివరించారు. టిడిపి పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త దేవరపు దొరబాబు మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడి కార్యకర్తలు ప్రతి ఏట నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కల్పించడం మంచి కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు రక్తహీనత సమస్య రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బిడ్డకు పూర్తిస్థాయిలో పాలు అందించాలంటే వారు తీసుకునే పౌష్టికాహారం పైనే ఆధారపడి ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పాలు, గుడ్లు ఇతర పౌష్టికాహారాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బోరుపల్లి ప్రభాకర్ అంగన్వాడి సూపర్వైజర్, టీచర్లు వనజ, పద్మావతి ఏఎన్ఎం
సుబ్బాయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది-సిడిపిఓ లక్ష్మి





**గంగవరం ,పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ ,ఆగస్టు 2:** తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని నెల్లిపూడి ,ఏటిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డకు తల్లిపాలు చేసే మేలును ,మురుపాలు అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు అందించాలని తద్వారా రోగ నిరోధక శక్తి బాగా పెరుగుతుందన్నారు. బాలింతలు అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డకు సమృద్ధిగా పాలు అందుతాయని వివరించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసిన పౌష్టికాహారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలక్ష్మి ,ఏఎన్ఎం సత్యవతి ,మహిళా సంరక్షణ కార్యదర్శి వెంకటలక్ష్మి ,కుమారి, అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే లైన్ ఎలైన్మెంట్ పై కలెక్టర్ తో సమీక్షించిన కాంతిలాల్ దండే.





**అమలాపురం , పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 2:** కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ కు సంబంధించి ఎలైన్మెంట్ పలు ప్రతిపాదనలు ఉన్నా యని వీటిపై రైల్వే ఓ ఎన్ జి సి ,గెయిల్, ఆర్ అండ్ బి జలవ నరుల శాఖ స్థానిక ప్రజానీకం ప్రజా ప్రతినిధులు జాతీయ రహదారుల అధికారులతో సంప్రదింపులు పూర్తి స్థాయిలో జరుపుతూ అందరికీ ఆమోదయోగ్యమైన ఒక ఎలైన్మెంట్ ప్రతిపాదనను ఎంపిక చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, రహదారులు మరియు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కోటిపల్లి– నరసాపురం రైల్వే లైన్ ఎలైన్మెంట్ ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తో సమీక్షించారు. మీ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ 57.21 కిలోమీటర్ల మేర రూ. 21. 20 కోట్లతో మంజూరు అయిం దని దీనిలో 75 శాతం కేంద్రం వాటా గా మిగిలిన 25 శాతం రాష్ట్ర వాటా గా నిర్ణయించారని తెలి పారు. కోటిపల్లి – అమలాపురం రైల్వే లైన్ కు సంబంధించి పూర్తి స్థాయిలో ఇప్పటికే సేకరించిన భూములను ఒక నెల వ్యవధి లో రైల్వే శాఖకు అప్పగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఎలైన్మెంట్ ప్రతిపాదనలను అన్నింటిని క్రోడీకరించి అన్ని విధాలుగా ఆమోదకరమైన ఒక ఎలైన్మెంట్ను రెండు నెలల కాలంలో అక్టోబర్ మొదటివారం నాటికి రూపొందించి సమర్పించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి, ఆర్డీవో జీ కేశవర్ధన రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ చిన్నబాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పై ఆగష్టు 6న ఛలో కలెక్టరేట్ కు ఆంధ్ర ఆటో వాలా పిలుపు.




**అమలాపురం టౌన్, పెన్ పవర్ ఆగస్ట్ 2:**రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న మహిళా ఉంచిత బస్సు అమలును రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేయాలని కె.యస బాబు, డిమాండ్ చేశారు.ఆంద్రా ఆటోవాలా యూనియన్ రామచంద్రాపురం డివిజన్ సమావేశం కామ్రేడ్ చెలికాని రామారావు స్మారక భవనం నందు జిల్లా అధ్యక్షుడు వాసం శెట్టి సత్తిరాజు అద్యక్షతన జరిగిన సమావేశానికి ఏ ఐ టి యు సి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ కె.సత్తి బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళలు కు ఉచిత బస్సు ప్రయాణం ప్రతిపాదన వాయిదా వేసి ఉపాధి కార్మికులు అయిన ఆటో కార్మికుల ప్రయోజనాలకు నష్టం వాటిల్లికుండా చూడాలని కామ్రేడ్ సత్తిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఊటాల వెంకటేష్ మాట్లాడుతూ కార్యాచరణ ను ప్రతిపాదన చేస్తూ మహిళలు ఉచిత బస్సు ప్రయాణం అమలు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని ఈనెల 06వ తేదీన జిల్లా కలెక్టర్ వారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కొందరున్నామని కార్మికులు ముందు ఉంచి ఆమోదం కోరారు. ఈ సమావేశంలో ప్రతిపాదన పై చర్చించి ఈనెల 6 వ తేదీన ఛలో జిల్లా కలెక్టర్ రేట్ కార్యక్రమం పిలుపునిచ్చింది.అదేవిధంగా
నూతన కమిటీ ఎన్నిక
17 మందితో డివిజన్ కమిటీ
,9 మంది తో డివిజన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా
ఉద్యమం ద్వారా సమస్యలను సంబంధిత ప్రభుత్వం అధికారుల ద్వారా,ప్రజా ప్రతినిధులు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సముచిత నిర్ణయం తీసుకునే విధంగా శాంతియుత పద్ధతులు ద్వారా కార్యాచరణ ఉండాలని సమావేశం తీర్మానించింది.
ఫైటింగ్ ఫండ్ పోరాట నిధి ఏర్పాటు చేసుకుని ముందుకు పోవాలని సమావేశం తీర్మానం చేసింది.యూనియన్ జిల్లా కమిటీ బాధ్యులు,డివిజన్ కమిటీ బాధ్యులు ఆటో స్టాండ్ ల అధ్యక్ష కార్యదర్శులందరూ ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆగష్టు 6వ తేదీ ఛలో అమలాపురం జయప్రదం చేయాలని సమావేశం తీర్మానిం చింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా ట్రెజరర్ మోకా శ్రీనివాసరావు వాసంశెట్టి శ్రీనివాసరావు నెల్లి వెంకటేశ్వరరావు ఒక్క మంగరాజు సూరిబాబు కాబినెట్ చంద్ర రావు మండపేట ద్రాక్షారామం రామచంద్రపురం డివిజన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు స్థాయి పెంచాలి

ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు



**గంగవరం, పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్, ఆగస్టు 2:**విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు స్థాయి పెంపునకు ఉపాధ్యాయుల కృషి చేయాలని ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు సూచించారు. శుక్రవారం మండలంలోని నెల్లిపూడి లో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు .పాఠశాలలోని పలు రికార్డులను పాఠ్య ప్రణాళికలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు .వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల కు కాచి చల్లార్చిన నీటిని త్రాగునీరుగా అందించాలన్నారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులను వెంటనే ఆరోగ్య కేంద్రాలకు తరలించే విధంగా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలన్నారు .బడి వయసు గల పిల్లలందరూ బడిలోనే ఉండాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు జరగాలని, పరిసరాలు వంటశాల ,పాఠశాల ఆవరణలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఉద్యానవన పంటల ద్వారా ఆర్థిక అభివృద్ధి



- ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్



**గంగవరం ,పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ ,ఆగస్టు 2:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని, తద్వారా గిరిజనలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్ వైస్ ఎంపీపీ గంగాదేవి సూచించారు. శుక్రవారం మండలంలోని దోనెల పల్లి ,పిడతమామిడి, మొల్లేరు, గంగవరం, లాక్కొండ, ఎండపల్లి , పంద్రప్రోలు పంచాయతీలకు చెందిన 55 మంది రైతులకు మామిడి, కొబ్బరి ,నేరేడు తదితర మొక్కలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున తదితరులు ఉన్నారు.

# సొసైటీ రుణాల బకాయిలు బ్యాంకు లోనే జమ చేయాలి

- మొల్లేరు సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ వీరబాబు రెడ్డి

**గంగవరం, పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్, ఆగస్టు 2:**మొల్లేరు ప్రాథమిక సహకార సంఘం ద్వారా అప్పులు పొందిన రైతులు రుణబకాయిలను గోకవరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ లో మాత్రమే జమ చేయాలని మొల్లేరు ప్రాథమిక సహకార సంఘం సొసైటీ పర్సన్ ఇంచార్జ వీరబాబు రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. ఈనెల 27న కార్యదర్శిగా పనిచేస్తున్న జయ రాజును విధుల నుండి తొలగించడం జరిగిందని, అయినప్పటికీ రైతులు వద్ద నుండి రుణ బకాయిలు వసూలు చేస్తున్నట్లు కొంతమంది రైతులు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు .ఈనెల 27 తర్వాతన మాజీ కార్యదర్శి జయరాజుతో చేసే ఎటువంటి ఆర్థిక లావాదేవీలు సొసైటీకి సంబంధం లేదన్నారు. రైతులు సొసైటీ కార్యాలయంలో గాని గోకవరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ లో గానీ బకాయిలు చెల్లించాలని సూచించారు.

# నోట్ బుక్స్ కిట్స్ ను విద్యార్థులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాట్ల.





**ముమ్మిడివరం, పెన్ పవర్ ఆగస్ట్ 2:**రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముమ్మిడివరం లోని ఎంజీఆర్ కాలేజ్ కు మంజూరు చేయబడిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర టెక్ట్స్ బుక్స్ మరియు నోటు బుక్స్ కిట్స్ ను స్థానిక శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు విద్యార్థులకు కిట్స్ ను అందజేశారు. ఎంజీఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ,ఈ సమావేశంలో ముఖ్యఅతిథి బుచ్చిబాబు మాట్లాడుతూ జూనియర్ కాలేజ్ కి కావలసిన వసతులన్నీ సమకూరుస్తామని అలాగే విద్యార్థులకు పూర్తి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మరియు కాలేజ్ ప్లే గ్రౌండ్ ను ఆవరణ అంతా పల్లమంతా మెరక చేయించి గ్రౌండ్ అంతా శుభ్రంగా ఉండేందుకు అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి గ్రౌండ్ పల్లమంతా మెరక చేయించేలా అధికారులతో మాట్లాడతానని ఆయన అన్నారు విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంలో బాగా చదువుకుని మంచి ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగాలు సాధించి బావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని చెప్పారు,
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి,రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్, జిల్లా కార్యదర్శి తాడి నరసింహారావు,నగర పంచాయతీ ఫ్లోర్ లీడర్ మరియు వార్డ్ కౌన్సిలర్స్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇనుపురాడుతో తలపై కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 2:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో పుట్టినరోజు వేడుకల్లో జరిగిన గొడవల్లో ఇనుప రాడ్ తో తలపై కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. ర్యాలీ గ్రామానికి చెందిన అయినం సతీష్, తాపీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఆగస్టు 1వ తేదీ రాత్రి సుమారు 9:30 గంటలకు చాకలిపేటలో ఉండగా అంతకు ముందు రోజు పుట్టినరోజు ఫంక్షన్ లో జరిగిన గొడవ నిమిత్తమై అదే గ్రామానికి చెందిన బబ్లు, సతీష్ ,విజయ్ లు కలిసి అక్కడ ఉన్న ఇనుపరాడితో అయినం సతీష్ తలపై కొట్టడంతో రక్తపు గాయం అవ్వగా కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్. శ్రీనివాసు తెలిపారు.

# పది, ఇంటర్ దూరవిద్యకు దరఖాస్తు స్వీకరణ

**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు-2:**ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ( ఓపెన్ స్కూల్) ద్వారా 2024-25 విద్యా సంవత్సరంలో పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాల ఫీజు చెల్లించుటకు జులై 31 నుంచి ఆగస్టు 27 వరకు అవకాశం ఉందన్నారు.అపరాధరుసుముతో ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 4 అవకాశం ఉందన్నారు. %ష్ట్ర్జూం://ట్ఱజూశీజూవఅం.ఎష్ట్రశీశ్రీ.ఖజూ.న్రశీఙ.ఱఅ%/ . వెబ్సైట్ ద్వారా
అడ్మిషన్ ల ప్రక్రియలో భాగంగా %జుఅతీశీశ్రీఎవత్ ఐతీఱఙవ% కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా కరపత్రాలు, బ్రోచర్లు, పోస్టర్స్ , ప్రోస్పెక్ట్స్ ను విడుదల చేశారు. జిల్లా లోని ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, కోఆర్డినేటర్లు విషయమును విస్తృత ప్రచారంచేసి విద్యార్థులు, అభ్యాసకులు %ఙూా% ఓపెన్ స్కూల్ లో చేరే విధంగా కృషి చేయవలసినదిగా డీఈవో జి. నాగమణి తెలిపారు

# విశ్వకర్మ పథకాన్ని అర్హులకు అర్హత కల్పించాలి: కలెక్టర్ నాగరాజు



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -2:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంను అర్హులందరికీ అర్హత కల్పించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం విశ్వకర్మ పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా పథకాన్ని అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గుంపగుత్తగా దరఖాస్తులు వస్తే క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఈ విధమైన చర్యలు వలన నిజమైన లబ్ధిదారులు ప్రయోజనానికి దూరం అవుతారన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమాజంలో వెనుకబడిన యానాది, ఎరుకల, తదితర ఎస్టి వర్గాలకు ప్రయోజనం చేకూరేలా, వారిని గుర్తించి దరఖాస్తు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎంతమంది శిక్షణ పొందారు, ఎంతమందికి బ్యాంకు రుణాలు మంజూరయ్యాయి తదితర విషయాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతి రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి సిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి విక్టర్, భీమవరం డి ఎల్ డి వో అప్పారావు పాల్గొన్నారు..

# యానాదులకు మెరుగైన జీవన విధానం కల్పించాలి : కలెక్టర్

- **యానాది కుటుంబాలకు మెరుగైన జీవన విధానం కల్పించే దిశగా చర్యలు చేపట్టాల జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.**



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -2:** కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ హౌసింగ్, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యానాదులు ఎక్కడ నివసిస్తున్న వారిని గుర్తించి గృహాలు లేని వారికి నమోదు చేయాలన్నారు. గురువారం భీమవరం లెప్రసీ కాలనీలో స్వయంగా పర్యటించడం జరిగిందని, ఇప్పటికే వాంబే గృహాలలో నివసిస్తున్న వారి గృహాల మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదనలను తయారుచేసి అందజేయాలన్నారు. అలాగే ఇంకా ఇల్లు లేని వారిని గుర్తించే నమోదు చేయాలన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా టాయిలెట్లు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తాడేపల్లిగూడెంలోని జగన్నాథపురం, పాలకోడేరులోని మోగల్లు, వీరవాసరం ఎస్.టి కాలనీ, తదితర ప్రాంతాల్లో ఉన్న యానాది కుటుంబాలను గుర్తించి ఇప్పటివరకు ఇల్లు పొందని వారిని నమోదు చేయాలన్నారు. వారి పిల్లలు అంగన్వాడి, పాఠశాలలో చేర్పించి చదువుకునేలా శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5.92 కోట్ల వ్యయంతో డ్రైయిన్ల ప్రక్షాళనకు చర్యలు : కలెక్టర్



- **జిల్లాలో 35 పనుల నిర్వహణకు ఆదేశం**

**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -2:** జిల్లాలో డ్రైయిన్స్ లో 5.92 కోట్ల వ్యయంతో చేపట్టిన 35 తూడు తొలగింపు పనులను విమర్శలకు తావులేని విధంగా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.లి

శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ నాగరాణి డ్రైనేజీ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులతో తూడు తొలగింపు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో అధిక వర్షాలు, వరదల కారణంగా పంట పొలాలు, నివాస ప్రాంతాలు పెద్ద ఎత్తున ముంపుకు గురయ్యాయన్నారు. ఇటువంటి పరిస్థితి పునరావతం కాకుండా నీటి పారుదల సాఫీగా సాగేలా డ్రైయిన్స్ లో తూడు తొలగింపు పనులను విమర్శలకు తావులేని విధంగా, కంటికి కనిపించేంత స్పష్టంగా నిర్వహించాలన్నారు. ఏ ప్రాంతంలో ఏ రోజు తూడు తొలగింపు పనులు చేపడుతున్నది ముందుగానే సంబంధిత ప్రాంత ప్రజాప్రతినిధులకు, రైతులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. అలాగే 64 పూడికతీత పనులకు 3.02 కోట్లు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. గునుపూడి సౌత్ డ్రైయిన్ కారణంగా తాడేరు చుట్టుపక్కల ప్రాంతంలోని సుమారు రెండు వందల ఎకరాల మేర నీరు చేరుతుందని, పొలిమేరతిప్ప మీడియం డ్రైయిన్ కారణంగా బ్యాక్ వాటర్ వలన సుమారు 500 ఎకరాలలో నీరు చేరుతుందని, ఉప్పుటేరు - చిన్న కాపవరం వద్ద ఉప్పుటేరు ప్రారంభం నందు నీటి ప్రవాహానికి కిక్కిస అడ్డు తగులుతుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ వివరించారు. అలాగే ఆకివీడు దుంపగడప గ్రామం వద్ద రైల్వే లైన్ క్రింద నిర్మించిన కల్వర్టులో పైపులు, మట్టి దిబ్బ తొలగించకపోవడంతో తూడు, తుక్కు అడ్డంపడి నీటి ప్రవాహానికి ఇబ్బంది కలుగుతుందని, ఈ విషయమై రైల్వే అధికారులతో మాట్లాడాలని ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. గునుపూడి సౌత్ డ్రైయిన్, పొలిమేర తిప్ప మీడియం డ్రైయిన్, ఉప్పుటేరు కిక్కిస తొలగింపు పనులకు ప్రతిపాదనలను సమర్పించాలని, వెంటనే నిధులను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఈ.ఈ డ్రైయిన్స్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఇలు జి. వినోద్ చంద్ర, కె.వరప్రసాద్, ఏఈఈలు పి.వెంకటేశ్వరరావు, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

# అప్రోచ్ రోడ్డు నిర్మించకుంటే ఉద్యమమే..






**అడబాల వెంకటేశ్వరరావు**


**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 2:** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ముంపుకు గురైన యాదవ కాలనీని శుక్రవారం రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు సందర్శించారు. మోకాలు లోతు వరద నీటిలో వెళ్లి కాలనీవాసులు సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రామవరం యాదవకాలనీలో మోకాలు లోతు నీరు నిలిచిపోతుంది. పది రోజులు పాటు నీరు నిల్వ ఉండిపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అనేక రకాల అంటువ్యాధులు వచ్చే ప్రమాదముంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా, పెద్దలు పనులకు వెళ్లాలన్న అదే మురికినీటిలో నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఐదు సంవత్సరాల్లో దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్అండ్ బి, పంచాయతీ అధికారులు దీనిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలి. సిమెంట్ రోడ్డును ఎత్తు పెంచి మురుగునీరు పోయే మార్గం చూపించాలన్నారు. కొంత మంది ఆక్రమణ వల్ల మురుగునీరు పోయే మార్గం కనిపించడంలేదు. ముఖ్యంగా హైవే నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ఈకాలనీ వాసులకు దారి తెన్ను లేకుండాపోయింది. అదేవిధంగా ఈ ప్రాంతాన్ని ఆనుకుని అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో జాతీయరహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో జంక్షన్లో అనేక మార్లు ప్రమాదాలు జరిగిన దాఖలాలున్నాయి. హైవే అధికారులు స్పందించి ఇక్కడ అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసి ఆ అప్రోచ్ రోడ్డు గుండా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలన్నారు. ఈసమస్యను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు విన్నవించడం జరుగుతుందన్నారు. హైవే అధికారులు రెండురోజుల్లో స్పం దించకపోతే హైవేపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణికంట వెంకటేశులు, చనిబోయిన నూకరాజు, గుర్రం వీరబాబు, మరుకుర్తి గంగాధర్, లొల్ల శ్రీను, గత్తి ప్రసాద్ ఉన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 2 :** వాడపల్లి గ్రామానికి చెందిన పైడికొండల శ్రీనివాస రావు నిబంధనలను విరుద్ధంగా మద్యం అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో ఆత్రేయపురం ఎస్ ఐ ఎస్. శ్రీనివాసు తన సిబ్బందితో కలిసి శుక్రవారం వాడపల్లి సెంటర్ లో ఉన్న పైడికొండల శ్రీనివాసరావు దుకాణంపై దాడులు చేయగా , అతను వద్ద 13 మద్యం సీసాలు స్వాధీనం పంచుకున్నారు.వీటి విలువ సుమారు 1989 రూపాయలు. ఉండవచ్చు అక్రమంగా మద్యం నిలవ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్. శ్రీనివాసు తెలిపినారు.

# నాయి బ్రాహ్మణ నూతన సహకార సంఘం ఏర్పాటు

- ఎమ్మెల్యే బండారు ను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 2:** ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శ్రీ సత్య కేశవ నాయి బ్రాహ్మణ సహకార సంఘంనూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ సత్య కేశవ నాయి బ్రాహ్మణ సహకార సంఘం శుక్రవారం నూతన కార్యవర్గ అధ్యక్షులు ర్యాలి వీర వెంకట సత్యనారాయణ, ర్యాలి కిషోర్ (వైస్ ప్రెసిడెంట్) పిప్పళ్ల బాలు (సెక్రెటరీ) జగత సత్యనారాయణ (ట్రెజర్) అండలూరి శ్రీనివాస్ (సహాయకులు) ఎన్నుకున్నట్లు నాయి బ్రాహ్మన పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మా సంఘం బలోపేతం చేయడానికి మేము ఎప్పుడూ కృషి చేస్తామని మాలో ఎవరికి కష్ట వచ్చిన మా సంఘ సభ్యులు అందరూ ముందుండి కలిసికట్టుగా ఆ సమస్యలను అధిగమిస్తామని అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు . అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బండారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి మహర్దశ - సీఆర్డీయే అధికారులతో చంద్ర బాబు సమీక్ష

**అమరావతి పెన్ పవర్ ఆగస్టు 2:** గత ప్రభుత్వం తగ్గించిన సీఆర్డీయే పరిధిని మళ్లీ పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. సచివాలయంలో సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశం జరిగింది.గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై చర్చించారు. మొత్తం 12 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూ కేటాయింపులు జరపాలని సీఎం సూచించారు.

గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్ష చేసి.. ఆసక్తి చూపే, పెట్టుబడులు పెట్టగలిగే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు. సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్లు పొడిగిస్తూ సమావేశంలో నిర్ణయించారు

దేశంలో టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు. 2015లో తెచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8352 చదరపు కిలోమీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మళ్లీ వెనక్కి తేవాలని అధికారులకు సూచించారు.

కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ -5 జోన్ పైనా సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష జరుపుతున్నామని అధికారులు సీఎంకి వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లేన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్సల్టెంట్లను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు: మంత్రి నారాయణ**

సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ..హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. సీఆర్డీయేలో కొత్తగా 778 మంది ఉద్యోగులను నియమించుకుంటామన్నారు. సీఆర్డీయే కోసం 32 మంది కన్సల్టెంట్లను తీసుకోవడానికి అథారిటీ నిర్ణయించిందన్నారు.

సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించామన్నారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే అంత వరకు కరకట్ట రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు.

అమరావతిలోని ఈ-5, 11, 13, 15 రోడ్లను ఎన్‌హెచ్‌కు కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతికి ఈఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్‌లు ఉంటాయన్నారు. అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఐకానిక్ బ్రిడ్జిల నిర్మాణమే చేపట్టనున్నట్టు తెలిపారు.

ఆర్-5 జోన్ అంశం ప్రస్తుతం కోర్టులో ఉందన్నారు. న్యాయ పరిశీలన అనంతరం దానిపై తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు. స్టార్టప్ ఏరియాపై సింగపూర్ ప్రభుత్వాన్ని తిరిగి సంప్రదించాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# వినూత్నరీతిలో నిరసన తెలిపిన పాఠశాల విద్యార్థులు





**అరకులోయ, పెన్ పవర్ ఆగస్టు 2**

అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ, ఆదివాసీ పిరిబంధ పివిటీజి గ్రామంలో నూతన పాఠశాల భవనం మంజూరు చెయ్యాలని, శుక్రవారం వినూత్న రీతిలో నిరసన తెలిపిన పాఠశాల విద్యార్థులు, వివరాలు ఇలా ఉన్నాయి, మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పిరిబంధ పి వి టి జి గ్రామములో గిరిజన ప్రాథమిక పాఠశాల 2022 సంవత్సరంలో భారీ వర్షం కారణంగా శిథిల వ్యవస్థలో ఉన్న పాఠశాల భవనం కూలిపోయింది, ప్రస్తుతానికి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు చందా వసూలు చేసి స్వచ్ఛందంగా పాఠశాల గుడిసెను నిర్మించారు, అయితే గత వైసిపి ప్రభుత్వం వాటిని గుర్తించి నూతన భవనం మంజూరు చేయలేదని స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా నూతన కూటమి ప్రభుత్వం చొరవతో,మహాప్రభో ప్రభుత్వానికి రెండు చేతులు జోడించి ఎత్తి నమస్కరిస్తు, మోకాళ్ళు క్రిందకు పెట్టి, నమస్కరిస్తూ పాఠశాల నూతన భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు, ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు గత్తుం బుజ్జి బాబు మాట్లాడుతూ అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ పిరిబంద గ్రామంలో 75 పివిటీజి కుటుంబాలు నివసిస్తున్నారని, పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారని,2022 సంవత్సరంలో తుపాను కారణంగా పాత పాఠశాల భవనం కూలిపోయిందని, ఇప్పటికీ నూతన భవనం ప్రభుత్వం మంజూరు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన మీకోసం కార్యక్రమంలో సర్పంచ్ కలెక్టర్ కు పిర్యాదు చేసిన ఇప్పటికీ ప్రభుత్వ అధికారులు స్పందించలేదని,ప్రస్తుతం స్వచ్ఛందంగా చందాలు వేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులు నిర్మించిన రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్నారని తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టాలని సిపిఎం గిరిజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు,ఈ కార్యక్రమం ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు పి.నాని బాబు సుంకర మెట్టు సర్పంచ్ గెమ్మెల చిన్న బాబు గ్రామస్తులు శారదా, నర్సమ్మ,అరషో పిల్లల తల్లి దండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుమ్మల్లగొంది గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

**ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 2**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గుమ్మల గొంది గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం కింద ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గూడెం కొత్తవీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు తెలిపారు.ఈ మేరకు గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్,గూడెం కొత్తవీధి హెల్త్ సిబ్బంది సమక్షంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,ఈ కార్యక్రమం కింద మండలంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న మంచినీటి ట్యాంకులు క్లీనింగ్ మరియు గ్రామాలలో శానిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీటిని మండల ఈవోఆర్డి పాపారావు సమక్షంలో పరిశీలించడం కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.గత నెల 25 నుండి ఆగస్టు 10 వరకు మండలంలో అన్ని ప్రాంతాలలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.

# గంజాయికి వ్యతిరేకంగా పెదవలస వారపు సంతలో ర్యాలీ

**మత్తు పదార్థాలు వద్దు నాణ్యమైన విద్య ముద్దు**

**ఆపరేషన్ పరివర్తనలో భాగంగా విద్యార్థులకు అవగాహన**

**సీఐ అప్పలనాయుడు,ఎస్సై అప్పలసూరి**







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 2:**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెల్లరాదని గూడెం కొత్తవీధి సీఐ బి.అప్పలనాయుడు,ఎస్సై కే. అప్పలసూరి కోరారు.గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిటిడబ్ల్యూ ఏ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ బి.అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ దృష్టి అంతా చదువుపైనే ఉండాలని ఎటువంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళరాదని ఆయన కోరారు.మత్తు పదార్థాలు వాడడం వలన చిన్నతనములోనే జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని అంతేకాకుండా కుటుంబ పరిస్థితులు తారుమారు కాగలవని ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా పోలీసు యంత్రాంగం గంజాయి నిర్మూలన దిశగా చేపట్టిన ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రాంతాలను ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,దీనిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ దృష్టి అంతా నాణ్యమైన చదువుపైనే కేంద్రీకరించాలని పాఠశాల ఆవరణలో గాని,బయట ప్రాంతాలలో గాని మత్తుమందులు వినియోగం చేయరాదని అటువంటి తప్పుడు పనులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా పాఠశాల ప్రాంతంలో గాని బయట ప్రాంతాల్లో గాని మత్తు పదార్థాలు అమ్మిన వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అధికంగా జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాలో విద్యార్థులు ఎటువంటి పాత్ర వహించరాదని అలా చేయడం వలన వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అందువల్ల ముఖ్యంగా విద్యార్థి దశ నుండే గంజాయి,నాటు సారా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ అప్పలనాయుడు కోరారు. అనంతరం పెదవలస జిటిడబ్ల్యూఏ స్కూల్ విద్యార్థులతో మత్తు ప్రదార్థాల వినియోగం వలన జరిగే అనర్థాల గురించి వివరిస్తూ భారీ ఎత్తున సంతలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి స్టేషన్ ఎస్ఐ అప్పలసూరి, పెదవలస అవుట్ పోస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడు ఇంటిని కూల్చేస్తారంటూ ప్రచారం

**అండగా నిలబడ్డ వైసిపి శ్రేణులు –స్టే రావడంతో వెనక్కి తగ్గిన అధికారులు**





**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 02) :**

పట్టణంలోనే ఓవైసీపీ నాయకుడి కట్టడాన్ని కూల్చి వేయడానికి అధికారులు సిద్ధమయ్యారన్న ఓ విశ్వసనీయ సమాచారం మేరకు మున్సిపాలిటీలో నాయకులందరూ అప్రమత్తమయ్యారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో 26 వార్డుకు చెందిన చిటికెల కరుణాకర్ అలియాస్ కన్నా కు సంబంధించిన కట్టడాన్ని కూల్చేందుకు రంగం సిద్ధమైందన్న విశ్వసనీయ సమాచారం మేరకు మున్సిపాలిటీలో వైసీపీ నాయకులందరూ తెల్లవారుజామున నాలుగు గంటలకే కన్నాకు అండగా నిలబడ్డారు. అత్యవసర సమావేశం మేరకు విజయవాడ ప్రయాణమైన మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ కూడా తన ప్రయాణాన్ని మానుకొని చిటికెల కన్నాకు అండగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే తెల్లవారుజాము నుండి అనేక నాటికి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉదయమే 8 పోలీస్ స్టేషన్ల నుంచి సిబ్బందిని రప్పించడం జరిగింది. అదేవిధంగా మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా సమావేశమయ్యారు. కానీ మధ్యాహ్నం వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మధ్యాహ్నం రెండు గంటల వరకు మున్సిపాలిటీ నాయకులందరూ అక్కడే వేచి ఉన్నారు. రెండు గంటల తర్వాత ఈ కట్టడానికి సంబంధించి హైకోర్టు నుండి స్టే రావడంతో, వాటికి సంబంధించిన కాపీలను మున్సిపల్ కార్యాలయానికి అందజేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మీడియాతో మాట్లాడుతూ 1977లోనే లాలం రాధాకృష్ణ నుండి ఈ ఆస్తిని కొలుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఆస్తికి సంబంధించి కరెంట్ బిల్లు, పన్నులు కడుతున్నారని తెలిపారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారని, నోటీస్కు సమాధానం ఇచ్చినప్పటికీ రెండో నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నోటీసు పై హైకోర్టును ఆశ్రయించగా స్టే వచ్చిందన్నారు. అయితే అన్ని పత్రాలు, అన్ని హక్కులు ఉన్నప్పటికీ అధికారులు ఈ విధంగా వేధింపులకు దిగడం సరికాదన్నారు. కన్నాకు అండగా నిలబడిన నాయకులందరికీ గణేష్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఏ నాయకుడికి, కార్యకర్తకు కష్టం కలిగిన ఇదేవిధంగా స్పందిస్తామన్నారు. ఒక విధంగా ఇటీవల ఎన్నికలలో అనూహ్య ఓటమి తరువాత, ఒక్కసారిగా నాయకులలో, కార్యకర్తల్లో చైతన్యం వచ్చింది. తమ సహచర మిత్రుడు పై వేధింపు చర్యలు చేపడుతున్నారనే సమాచారం తెలియగానే వైసిపి నాయకులందరూ ఒకటయ్యారు. ఎవరికి కష్టం వచ్చినా ఇదే విధంగా స్పందించాలని నిర్ణయానికి వచ్చారు. సంఘటనా స్థలం వద్ద మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తో పాటు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, గొలుసు నరసింహమూర్తి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, పట్టణ పార్టీ అద్యక్షుడు ఏకా శివప్రసాద్, చింతకాయల వరుణ్, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయితే అత్యంత కీలకమైన సమాచారం మేరకు అదే వార్డులో ఓ టిడిపి నాయకుడు ఇంటిని కూల్చివేసేందుకు కోర్టు నుండి ఆదేశాలు వచ్చాయని, దానిని కూలగొట్టేందుకే అధికారులు సిద్ధమయ్యారని, టిడిపి పెద్దల నుండి వచ్చిన ఒత్తిడి మేరకు అధికారులు వెనక్కి తగ్గినట్లు సమాచారం. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# అభివృద్ధికి ఆ నేత అడ్డు...!

**జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనిని మాజీ ఎంపీపీ అడ్డుకోవడం పై గ్రామస్తుల అభ్యంతరం**



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 2**

ఏ ప్రభుత్వం హయాం లోనైనా, ఏ గ్రామంలోనైనా, అభివృద్ధి పనికి అన్ని పార్టీల నేతలు సహకరించాల్సిందే అయితే ఇందుకు భిన్నంగా ఆ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనిని స్వయాన అధికార కూటమి నేత ఒకరు అడ్డుకునే పని చేయడంపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని మర్రివాడ పంచాయతీ గుడ్లపల్లి రోడ్డు నుంచి పిడతా మామిడి గ్రామం వరకు గ్రావిల్ రోడ్డు నిర్మాణానికి గాను సుమారు 35 లక్షల నిధులు గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయ్యాయి. ఈ మేరకు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ అప్పట్లో సుమారు 40% మేర నిర్మాణం పనులు పూర్తి చేశారు. అనివార్య కారణాలవల్ల గత రెండు సంవత్సరాలుగా పనిని నిలుపుదల చేశారు అయితే ఇప్పుడు ప్రస్తుతం కాంట్రాక్టర్ పనిని పూర్తిచేసేందుకు సన్నిద్ధం అవుతున్నందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నందున మర్రివాడ మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గొలిసింగి సత్యనారాయణ అడ్డుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు అలాగే సర్పంచ్ మాదల సత్యవతి మాజీ సర్పంచ్ మాదల చిన్నారావు తదితరుల ఫిర్యాదు మేరకు ఎంపీపీ బడుగు రమేష్ బాబు రోడ్డు నిర్మాణ పని వద్దకు వెళ్లి పనులు యధావిధిగా జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి నేత అభివృద్ధి పనిని అడ్డుకోవడం వైసిపి నేత అడ్డుకోవడం తగదని అనడం తో ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశం అయింది.

**అభివృద్ధిని ఎవరు అడ్డుకున్న నేరస్తులే: మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

మండలంలోని మర్రివాడ పంచాయతీ పిడతమామిడి నుండి గుడ్లపల్లి రోడ్డు వరకు నిర్మాణం అవుతున్న రోడ్డు పనులను టిడిపి నేత గొలిసింది సత్యనారాయణ అడ్డుకుంటున్నారన్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దృష్టికి తేగ ఆమె స్పందిస్తూ అభివృద్ధి పనులకు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని అభివృద్ధి పనులను అడ్డుకున్న వారు ఎంతటి వారైనా నేరస్తులే అని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి పనులు అయినా మంజూరు అయితే వాటిని కూటమి నేతలు అందరూ కలిసికట్టుగా వాటిని పూర్తిచేసే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇటువంటి సంఘటనను ఏ గ్రామంలో జరగకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు ముందుకు దూసుకుపోయేలా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. కాగా మర్రివాడ పంచాయతీ లో జరిగిన ఈ సంఘటన విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# హెచ్.పి గ్యాస్ కేంద్రం మూసివేత! నిలచిన ఈ కేవైసీ!

**ఎటువంటి సమాచారం లేకుండా అర్ధాంతరంగా మూసివేత పై గిరిజనుల ఆగ్రహం!**

**పత్రికల్లో వచ్చిన కథనాలతో ఈ కేవైసీ నిలిపివేత**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 2 :**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని హెచ్పి గ్యాస్ కేంద్రంలో ఈకేవైసీ చేయించుకోవడానికి భారీ ఎత్తున నిధులు వసూలు చేస్తున్నారని వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో హెచ్పి గ్యాస్ కేంద్రం కార్యాలయాన్ని అర్థాంతరంగా మూసివేశారు.ఈ కేంద్రంపై పలు ఆరోపణలు రావడంతో అప్రమత్తమైన గ్యాస్ కేంద్రం నిర్వాహకులు ఎవరికి అందుబాటులో లేకుండా మూడు రోజులపాటు గ్యాస్ కేంద్రం తెరవడం లేదని నోటీస్ బోర్డులో నోటీసు అంటించి కార్యాలయానికి గ్యాస్ కేంద్రానికి తాళాలు వేశారు.ఈ హెచ్పి గ్యాస్ కేంద్రంలో ఈకేవైసీ చేసుకోవడానికి పలు ప్రాంతాల నుండి గిరిజనులు తరలివచ్చి తాళాలు వేసి ఉండడంతో తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.తాము ఎన్నో పనులు ఆపుకొని ఈ కేవైసీ చేయించుకోవడానికి వస్తే గ్యాస్ కేంద్రం మూసివేసి ఉందని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఇలా గ్యాస్ కేంద్రాన్ని మూసి వేయడం పట్ల గిరిజనులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు.ఆగస్టు 30 తేదీ లోగా గ్యాస్ కనెక్షన్ ఈ కేవైసీ చేయించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమయాన్ని కేటాయించిందని,అయితే ఈ గ్యాస్ కేంద్రంలో సరైన ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో గ్యాస్ ఈ కేవైసీ చేయడం కష్టతరంగా అవుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కేవైసీ చేయించడానికి హెచ్ పి గ్యాస్ నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలు గ్రామాల గిరిజనులు కోరారు. హెచ్.పీ గ్యాస్ ఈ కేవైసీ ఎటువంటి అదనపు నిధులు తీసుకోకుండా చేయాల్సి ఉండగా అధిక నిధులు తీసుకొని చేస్తున్నారని వచ్చిన విమర్శల నేపథ్యంలో ఈ గ్యాస్ కేంద్రాన్ని యాజమాన్యం మూసి వేసింది.అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని ఎటువంటి అదనపు నిధులు వసూలు చేయకుండా గ్యాస్ వినియోగదారులకి ఈ కేవైసీ ఉచితంగా చేసే విధంగా ఏర్పాటు చేయాలని పలు ప్రాంతాల గిరిజనులు కోరుతున్నారు.

# కడుతులలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ

**నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టం -తల్లిపాలు తాగిన పిల్లలకే ఆరోగ్యం, ఆనందం**

**లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ చిట్టపుల్లి భాగ్యవతి**







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 02:**

నవమాసలు మోసి బిడ్డను కని పెంచచడంలో తల్లి పాత్ర చాలా కీలకమైందని, పుట్టిన వెంటనే బిడ్డకు స్తన్యమివ్వడం చాలా అవసరమని లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్టీపర్పస్ హెల్త్ సూపర్ వైజర్ చిట్టపుల్లి భాగ్యవతి తెలిపారు. లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కడుతుల గ్రామంలో అంగన్వాడీ టీచర్ సిరగం పార్వతి ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత తుల్యమైన తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నవజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్టమని, పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలని, తల్లిపాలు మొదటి ఆరు నెలలు శిశువుకు ఎంతో శ్రేష్టమన్నారు. ప్రపంచంలో సుమారు 120 కి పై దేశంలో తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటారన్నారు. బిడ్డకు పోషకాహారాన్ని ఇవ్వడం మాత్రమే కాదు దీనివల్ల తల్లి బిడ్డల బాంధవ్యాన్ని పెంచుతుందన్నారు. పసి వయసులో తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా భద్రతను నిస్తుందని, బిడ్డ పుట్టిన వెంటనే మొదటి టికాగా తల్లిపాలే పనిచేస్తాయని, తల్లిపాలే దివ్య ఔషధం అన్నారు. ఈనెల 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. "డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు" అనే నినాదాలు చేశారు. గ్రామంలో ఫ్రైడే డ్రైడే సందర్భంగా పరిసరాలను శుభ్రపరిచారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామ ప్రజలు పరిశుభ్రంగా ఉండాలని, దోమతెరలు వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోలపుట్టు సచివాలయం ఏఎన్ఎం గౌరమ్మ, వెలుగు సిసి దేవమ్మ,ఆశ కార్యకర్త కిముడు శాంతమ్మ, అంగన్వాడి ఆయా పద్మ, గ్రామ పెద్దలు సింహాచలం, అర్జున్, గర్భిణీలు, బాలింతాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాలు వారోత్సవాలో గర్భిణీలకు సీమంతాలు



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు2**

బిడ్డ పుట్టినది మొదలు ఆరు నెలలు దాటే వరకు తల్లి పాలు అందించిన నాడే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయకుమారి అన్నారు. తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొయ్యూరు మండలం కంఠారం సెక్టర్ పరిధిలో ఆర్. కొత్తూరు, మల్లవరం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. మండల కేంద్రం లో పిల్లలు ఐసీడీఎస్ అధికార్లు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా పి ఓ గర్భిణీ లు, బాలింతల సమావేశం లో మాట్లాడుతూ. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు చనుబాలు పట్టించాలన్నారు. దింతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతున్నారన్నారు. శ్వాశ కు సంభంధించిన వ్యాధులు చొక కుండా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సూపరవైజర్ సునీతాబాలమణి, అంగన్వాడి టీచర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపం కొరవంగి చంద్రయ్య దీనస్థితి..

**కాలు శస్త్ర చికిత్స కొరకు దాతలు సహాయం చేయాలని వేడుకోలు**

**స్టాప్ రిపోర్టర్ పెన్ పవర్ పాడేరు/ పెదబయలు/**



**గూడెం కొత్తవీధి, ఆగస్టు 2**

అల్లూరి సీతారామరాజు పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ తూలం గ్రామానికి చెందిన కోరవంగి చంద్రయ్య అనారోగ్య పరిస్థితులలో వారి కుటుంబం దీనస్థితిలో ఉండటంతో వారిని చూసిన పలువురు తీవ్ర విచారం వ్యక్తపరుస్తున్నారు. కోరవంగి చంద్రయ్యకు గత ఎనిమిది సంవత్సరాల నుండి కుడి కాలుకు దీర్ఘకాలిక వ్యాధి రావడంతో వైద్యులు మోకాలు వరకు కాలును తొలగించారు. అయితే మరల ఇప్పుడు అదే కాలుకు మోకాలు నుండి పైకి మళ్లీ పుండు ఏర్పడి మురుగుపోతుంది. భార్య ఇద్దరూ చిన్నపిల్లలతో జీవనం సాగిస్తున్న చంద్రయ్య తన కాలు మళ్లీ మురిగిపోతుండటంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నాడు. కటిక పేదరికం, ఆపై భార్య ఇద్దరు పిల్లలు. ఏమి చేయాలో తెలియని స్థితిలో మానసికంగా కృంగిపోతున్నాడు. మరల ఆపరేషన్ చేయించుకోవడానికి చిల్లిగవ్వలేని పరిస్థితి. దీంతో కుటుంబం తీవ్ర మనోవేదనకు గురి అవుతుంది. రోజురోజుకు కాలు కుళ్ళిపోతుంది. ఈయన దీన పరిస్థితిని చూసి పలువురు స్నేహితులు, ఇరుగుపొరుగువారు అతనికి ఏదైనా సహాయం చేయాలని సంకల్పించుకున్నారు. వివిధ ప్రచార మాధ్యమాలలో ఈయన యొక్క దీన పరిస్థితిని వివరిస్తున్నారు. చంద్రయ్య తనకు దాతలు సహాయం చేయాలని, మీరు సహాయం చేస్తే నా కుటుంబాన్ని బ్రతికించిన వారు అవుతారని దాతలు దయతలచి ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించాలని దీనంగా అభ్యర్థిస్తున్నాడు. తనకు ఫోన్ లేదు కాబట్టి తమ కుటుంబ సభ్యుల ఫోన్ పే నెంబర్ కు దాతలు ఎంతో కొంత సహాయం చేసి నా ఆపరేషన్కు సహాయం చేయగలరని దీనంగా వేడుకుంటున్నాడు. 90142 49128( బుటారి సుబ్బారావు ) నెంబర్కు ఫోన్ పే చేయాలని కోరుతున్నారు. ఈయన దీన పరిస్థితిని చూసి పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. పలువురు దాతలు సహాయం చేయాలని, మిత్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి






**కురుపాం ,పార్వతీపురం,పెన్ పవర్ ఆగస్టు 2**

ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర్ రావు అన్నారు. పార్వతిపురం మండలం రావికోన గ్రామంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, ఐఆర్పీడబ్ల్యూఏ, డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరం మిమ్స్ హాస్పిటల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో; మెగా ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ రావికోన వంటి మారుమూల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆవశ్యమన్నారు. సీజనల్ వ్యాధులు, మలేరియా, చిన్నపిల్లల వ్యాధులు, మహిళల గర్భ కోశ వ్యాధులు తదితర వ్యాధుల పట్ల అవగాహన కలిగించడంతో పాటు వైద్య పరీక్షలు చేయడం ముదావహం అన్నారు. మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని - గిరిజనులు;దీనిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. బాగా మరిగించి చల్లార్చిన నీళ్లు తాగాలని, నిల్వ ఆహార పదార్థాలు పదార్థాలు తినరాదని ఆయన సూచించారు. మలేరియా జ్వరాలపై దృష్టి పెట్టాలని;తగు మందులు తీసుకొని జాగ్రత్తగా పడాలని ఆయన చెప్పారు. మలేరియా కు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో దోమలు భారీ పడకుండా దోమతెరలు అందజేయాలని జిల్లా; వైద్య శాఖకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిపి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. రావి కోన, చందలింగి, కొత్తవలస, అడ్డూరు వలస, ఆర్కే బట్టీ వలస గ్రామాలకు చెందిన;దాదాపు 250 మందికి వైద్య పరీక్ష నిర్వహించారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్;ఎం శ్రీరాములు స్త్రీలకు హైజినిక్ కిట్లు, రేకులు; పాడైపోయిన; ఇల్లులకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి ఎన్ బి రావు ఆధ్వర్యంలో సుమారు 300 పులిహార ప్యాకెట్లు, డాక్టర్స్ కు వాటర్ బాటిల్స్ బిస్కెట్స్ టీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం;జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి వాగ్దేవి, డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డా.టి జగన్మోహన్ రావు, డాక్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై వివేక్, జయప్రకాష్ బాబు, అడ్డూరవలస పి హెచ్ సి; సిబ్బంది,; రావి కోన సర్పంచ్; రామస్వామి, బార్ అసోసియేషన్;ప్రెసిడెంట్; ఎన్ శ్రీనివాసరావు,; మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు డాక్టర్ భోగేశ్వరరావ్, డాక్టర్ దుర్గాప్రసాద్, ఎన్జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్; కిషోర్, డాక్టర్ మధుసూదన్, నిమ్స్ పి ఆర్ ఓ శ్రీనివాసరావు, పార్వతీపురం డాక్టర్స్, మిమ్స్ డాక్టర్స్, ఐఆర్పి డబ్ల్యూ ఏ, డైరెక్టర్ ప్రకాష్, లైన్స్ క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు, స్థానిక స్కూలు హెడ్మాస్టరకు రామారావు, కాంతమ్మ;తదితరులు హాజరయ్యారు.

## తహసీల్దార్లు సమర్థవంతమైన సేవలు అందించాలి





**కురుపాం పార్వతీపురం,పెన్ పవర్ ఆగస్టు 2**

మండలాల్లో సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తహసీల్దార్లను ఆదేశించారు. తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమావేశం జరిగింది. రెవెన్యూ అంశాల పట్ల సానుకూలంగా స్పందించి మంచి పరిష్కారం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. సమస్యలపై ముఖ్యంగా భూసమస్యల పట్ల క్షుణ్ణంగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు. మండలాల్లో సంభవించే విపత్తులు, ఇతర సమస్యలను ముందుగా గుర్తించే విధంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి సమాచారం పక్కాగా కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్, భూ సేకరణ, గృహ నిర్మాణం, తదితర అంశాలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పారిశ్రామిక తదితర అవసరాలకు జిల్లాలో లాండ్ బ్యాంక్ అవసరమని, అందుకు అవసరమగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వెంకట రమణ, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**అరకులోయ, పెన్ పవర్ ఆగస్టు 2 :**

అరకులోయ మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థానిక డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం (ఎన్ ఎస్ ఎస్) అధ్యక్షతన పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపల్ భరత్ కుమార్ నాయక్, అధ్యాపకులు,పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మృతికి నివాళి అర్పించారు,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పింగళి వెంకయ్యని జాతీయ జెండా ఆవశ్యకతను గొప్పతనాన్ని కొనియాడారు .కళాశాల చరిత్ర అధ్యాపకురాలు వై విజయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమ కాలంలో 1906 నుంచి 1922 వరకు జరిగిన స్వతంత్ర ఉద్యమ ఘట్టాల్లో ముఖ్యమైన పాత్ర పోషించారనీ, 1916 లో భారతదేశానికి ఒక జాతీయ జెండా అనే పుస్తకాన్ని ఆంగ్లంలో రాసి ప్రచురించారన్నారు, పింగళి వంటి గొప్ప వ్యక్తి మన ఆంధ్రుడు కావడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. ఆర్ట్స్ విభాగాధిపతి పి నాగబాబు మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన మన జాతీయ జెండాను భారత జాతీయ కాంగ్రెస్ 1921లోఆమోదించిందనీ




తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్య సి కోఆర్డినేటర్ పి కొండబాబు ఎన్ఎస్ఎస్ పిఓ యం అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్ పి సుందరి రాణి ఎస్ రాజు వికామేశ్వరరావు బి లచ్చన్న ఎస్ అప్పారావు కే సునీల్ ఎస్ సోంబాబు ఆర్ట్స్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నైట్ డ్యూటీలను ఉపసంహరించాలి

**కురుపాం పెన్ పవర్ ఆగస్ట్. 02**



వీఆర్ఏల నైట్ డ్యూటీలను వెంటనే ఉపసంహరించాలని మన్యం జిల్లా వీఆర్ఏల సంఘ అధ్యక్షులు జి. ఈశ్వరరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు .శుక్రవారం మండల కేంద్రమైన కురుపాం లో పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వీఆర్ఎల పై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా మోపిన నైట్ డ్యూటీలను ఉపసంహరించుకోని నిలుపుదల చేసేలోపు ప్రత్యేక అలవెన్స్ ఇచ్చి, భద్రత కల్పించాలని మహిళలతో రాత్రి పూట డ్యూటీలు వెంటనే ఆపి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా మన రాష్ట్రంలో కూడా పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 3వ, తేదీ స్థానిక ఎంఆర్ లకు, ఆగష్టు 6న ఆర్ డి ఓ లకు, 9న జిల్లాకలెక్టర్లకు ఆగష్టు 14,15 తేదీలలో మంత్రులు, ఎంఎల్ఎ లకు రాయబారాలు నిర్వహించే కార్యక్రమానికి వీఆర్ఏ లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఉపాధి కూలీల వేతనాలు చెల్లిచాలి

**భకాయి పడ్డ 141 కోట్లు రూపాయలు తక్షణమే చెల్లించండి -సిఐటియు డిమాండ్**



**అరకులోయ పెన్ పవర్ ఆగస్టు 2**

జిల్లాలో ఉపాధి కూలిల వేతనాలు, 9 వారాల 140 కోట్లు బకాయిలు ఉన్నాయని, తక్షణం విడుదల చేయాలని ఉపాది కూలీల యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది, శుక్రవారం అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు, అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు పత్రిక విలేకరులకు సమావేశంలో తెలిపారు,కూలి పనిచేసి తొమ్మిది వారాలు గడిచిన వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. జిల్లాలో నాలుగు లక్షల 59 వేల మంది కూలీలు ఉపాధి పొందుతున్నారని సకాలంలో కూలి డబ్బులు చెల్లించకపోతే ఎలా బ్రతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణం రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు, ఉపాధి కూలీలకు ఆర్థికంగా ఆదుకోవాలని వారు తెలిపారు, ఉపాధి కూలీలు బకాయి పడ్డ డబ్బులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున కూలీలతో కలిసి కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని ప్రభుత్వా అధికారులకు హెచ్చరించారు, ఈ సమావేశంలో సంఘం నాయకులు తాముల జోషి, కొర్ర సుబ్బారావు, తదితరులు, పాల్గొన్నారు.

## గిరి రైతులకు యూరియా పంపిణీ...!



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 2**

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరినాట్లను వేసే ముందు ఎకరానికి 25 కిలోలు, నాట్లు వేసిన నెల రోజుల తర్వాత మరో 25 కిలోల చొప్పున యూరియాను వేసుకోవాలని కొయ్యూరు మండల వ్యవసాయ అధికారిణి డీ.ఉమాదేవి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని శింగవరం రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఉషా, మర్రివాడ గ్రామ ఉద్యాన సహాయకులు ఎండన్నతో కలిసి పలువురు రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ..., రైతులకు 50 కిలోల యూరియా బస్తాను, రూ.267కు అందిస్తున్నామని చెప్పారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియాను సరఫరా చేస్తామని తెలిపారు. రైతులు తమ పరిధిలోని ఆర్బీకేల వద్ద నుంచి యూరియా తీసుకోవాలని సూచించారు. అలాగే రైతులు వరినాట్లు వేసే ముందు కొనలను తుంచి నాట్లు వేయాలని, ఇలా చేయడం వల్ల ఆకు ముడత పురుగు గుడ్లను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై రైడ్ చేసి నగదు సీజ్ చేసిన జామి పోలీసులు

**విజయనగరం, పెన్ పవర్ ఆగస్టు 02**

జామి మండలం అలమండ గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసినట్లుగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఆగస్టు 2న తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా ఓపెన్ డ్రింకింగు, ఈవ్ టీజింగు, పబ్లిక్ న్యూసెన్సు చేస్తున్న వారిపైనా, పేకాట ఆడుతున్న వారిపైనా, బెట్టింగులకు పాల్పడుతున్న వారిపైనా రైడ్స్‌ను ముమ్మరం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఇందులో భాగంగా జామి మండలం అలమండ గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై జామి ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రైడ్ చేసి, పేకాట ఆడుతున్న 7గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి పేకాటలో బెట్టింగులకు వినియోగిస్తున్న రూ. 71,600/-ల నగదును స్వాధీనం చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.



# ఢిల్లీ సీన్ హైదరాబాద్‌లో రిపీట్ కాకూడదు.. అమీర్‌పేట్, దిల్‌షుక్‌నగర్, అశోక్‌నగర్.. బీ కేర్‌ఫుల్

ఢిల్లీలో రావుస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన విషాదం హైదరాబాద్‌లో రిపీట్ కాకూడదు. ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్ నగర్ లో జూలై 28న సివిల్స్ కోచింగ్ సెంటర్ బేస్ మెంట్ లోకి వరదలు వచ్చి ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. ప్రమాద సమయంలో గ్రౌండ్ ఫ్లోర్ లో పదుల సంఖ్యలో అభ్యర్థులు చదువుకుంటున్నారు. రోడ్డుపై చేరిన వరద నీరు కారణంగా బేస్మెంట్ గేట్లు విరిగిపోయి అందులోకి నీరు చేరింది. జూలై 28న రాత్రంతా వారం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. రెస్క్యూ టీం ఎంత ప్రయత్నించినా ముగ్గరి ప్రాణాలు పోయాయి. అయితే అదే తరహాలో హైదరాబాద్ లో అమీర్ పేట్,
ఆర్టీసీ క్రాస్ రోడ్, అశోక్ నగర్, దిల్ షుక్ నగర్ లో కూడా భారీగా కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి ఎంతో మంది విద్యార్థులు హైదరాబాద్ లో కోచింగ్ తీసుకుంటున్నారు. ఒక్కో క్లాస్ రూంలో వందల మంది కూర్చుంటారు. స్టడీ హాల్స్ కుప్పలు తెప్పలుగా వెలిశాయి. వాటికి అనుమతులు ఉన్నాయా? వాటిలో ఎన్ని బిల్డింగులకు ఫైర్ సేఫ్టీ పర్మిషన్లు ఉన్నాయి. విపత్కర పరిస్థితుల్లో బయపడేందుకు కోచింగ్ సెంటర్లు సేఫ్టీ ప్రికాషన్లు పాటిస్తున్నాయా? GHMC అధికారులు అప్పుడప్పుడు సోదాలు చేస్తున్నారు. జరగరాంది ఏమైనా జరిగితే నష్టం భారీగా ఉంటుంది. ఇప్పటికైనా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారులు కోచింగ్ సెంటర్లపై దృష్టి పెట్టాలి. ఆ బిల్డింగుల సామర్థ్యం ఎంత.. ఎంతమంది విద్యార్థులు అక్కడ



ఉన్నారని ఆరా తీయాయి. సేఫ్టీ రూల్స్ పాటించని కోచింగ్ సెంటర్లపై యాక్షన్ తీసుకోవాలి. ఇన్ స్టిట్యూట్లు నడిపిస్తున్న సంస్థల పర్మిషన్లు చెక్ చేయాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన బీజేపీ నేత జీవీఎల్... ఎందుకంటే...!

నిన్న చంద్రబాబు పర్యటన వేళ మడకశిరలో సీపీఎం నేతల అరెస్ట్

పోలీసుల తీరు ఇంకా మారలేదన్న నారా లోకేశ్

సీపీఎం నేతలకు క్షమాపణ తెలుపుతూ ప్రకటన విడుదల

నారా లోకేశ్ చర్య పట్ల జీవీఎల్ స్పందన



బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు ఏపీ మంత్రి నారా లోకేశ్ ను అభినందించారు. అందుకు కారణం ఉంది. నిన్న సీఎం చంద్రబాబు మడకశిర పర్యటన సందర్భంగా పోలీసులు సీపీఎం నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. దీనిపై నారా లోకేశ్ స్వయంగా సీపీఎం నేతలకు క్షమాపణలు తెలిపారు. పోలీసుల తీరు ఇంకా మారలేదని, ఇలాంటివి పునరావృతం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు లోకేశ్ ఓ క్షమాపణ ప్రకటన విడుదల చేశారు. దీనిపై జీవీఎల్ నరసింహారావు స్పందించారు. "నారా లోకేశ్ గారూ... మీ శాఖలో జరిగిన తప్పు కాకపోయినా, పోలీసుల మితిమీరిన చర్యలకు ఈ సందేశంతో క్షమాపణ చెప్పారు. అలాగే, మీ విద్యాశాఖలో అనేక ప్రభుత్వ పథకాలకు తెలుగు ప్రముఖుల పేర్లు పెట్టి రాజకీయాల్లో మంచి సంప్రదాయాలకు తెరదీశారు. అందుకు అభినందనలు తెలుపుతున్నాను" అంటూ జీవీఎల్ ట్వీట్ చేశారు.

# భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

పశ్చిమాసియాలో అనిశ్చితి

అంతర్జాతీయ పరిణామాలతో కుదుపులకు గురైన మార్కెట్లు

నష్టాల బాటలో సెన్సెక్స్, నిఫ్టీ



గత కొన్ని రోజులుగా జీవనకాల గరిష్ఠాలను తాకుతూ దూసుకెళ్లిన భారత స్టాక్ మార్కెట్ నేడు కళ తప్పింది. స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ నేడు భారీ నష్టాలు నమోదు చేశాయి. సెన్సెక్స్ ఏకంగా 885 పాయింట్లు నష్టపోయి 80,981 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా అదే బాటలో 293 పాయింట్ల నష్టంతో 24,717 వద్ద ముగిసింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం, తద్వారా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. దాంతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు కూడా కుదుపులకు గురయ్యాయి. హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభాలు అందించాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, విప్రో, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి.

# మెడల్ కొట్టు.. కారు పట్టు: ఒలింపిక్ విజేతలకు బిలియనీర్ సూపర్ ఆఫర్



పారిస్ ఒలింపిక్ పతక విజేతలకు ప్రముఖ వ్యాపారవేత్త, జేఎస్ డబ్ల్యూ కంపెనీ చైర్మన్ సజ్జన్ జిందాల్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. పారిస్ వేదికగా జరుగుతోన్న ఒలింపిక్స్‌లో మెడల్ గెలిచిన ప్రతి భారత అథ్లెట్‌కు త్వరలో లాంఛ్ కానున్న ఎంజీ విండర్స్ కారును బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జిందాల్ ఈ విషయాన్ని అనౌన్స్ చేశారు.
విశ్వ క్రీడల్లో అంకితభావంతో ఆడి పతకం గెలిచిన వారి గొప్ప విజయానికి ఇది సరైన బహుమతి అని సజ్జన్ జిందాల్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా, పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకు ఇండియా మూడు కాంస్య పతకాలు గెలుచుకుంది. ఈ మూడు మెడల్స్ షూటింగ్?లోనే రావడం విశేషం. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో స్టార్ షూటర్ మను భాకర్ బ్రాంజ్ మెడల్ గెల్చుకోగా.. ఇదే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ డ్ ఈవెంట్‌లో సరబ్ జిత్ సింగ్, మను భాకర్ జోడి కాంస్య పతకం కైవసం చేసుకుంది.
ఇక ఎయిర్ రైఫిల్ 3 ప్రొజిషన్ 50 మీటర్ల వ్యక్తిగత విభాగంలో స్వప్నిల్ కుసాలే బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం వీరు ముగ్గురు పారిస్ ఒలింపిక్స్ లో భారత్ తరుపున పతకాలు సాధించారు. మరి కొన్ని ఈవెంట్లలో ఇండియాకు మెడల్స్ వచ్చే ఛాన్స్ ఉంది.

# బీఎస్ఎన్ఎల్ 5జీ.. వీడియో కాల్ మాట్లాడిన కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా



ప్రభుత్వరంగ టెలికాం సంస్థ భారత సంచార్ నిగం లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఓ వైపు 4జీ సేవలను ప్రారంభిస్తూనే... మరోవైపు 5జీపైనా కూడా సన్నాహాలు చేస్తోంది. తాజాగా టెస్టింగ్ దశలో ఉన్న బీఎస్ఎన్ఎల్ 5జీ నెట్‌వర్క్‌ను కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పరీక్షించారు. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ–డీఓటీ) క్యాంపస్‌లో 5జీ ద్వారా వీడియో కాల్ మాట్లాడారు. ఈ వీడియోను తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. 'కనెక్టింగ్ ఇండియా' అనే లైన్‌తో ఈ వీడియోను షేర్ చేశారు. కాగా, ఈ ఏడాది చివరిలోగా దేశంలోని చాలా ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.ప్రైవేటు టెలికాం సంస్థలన్నీ ఇప్పటికే 5జీ నెట్ వర్క్ ను ప్రారంభించి, విస్తరిస్తుండగా... ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ ఇన్నాళ్లకు 4జీ సేవలు అందుబాటులోకి తీసుకురావడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

# బీఆర్ఎస్ సభ్యులపై దానం నాగేందర్ పరుషపదజాలం... ఆపై వివరణ

తాను సభలో మునుపెన్నడూ అలా మాట్లాడలేదన్న దానం నాగేందర్

తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసిన దానం నాగేందర్

వ్యాఖ్యలను పరిశీలించి అవసరమైతే రికార్డుల నుంచి తొలగిస్తానన్న స్పీకర్



హైదరాబాద్ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ అంశంపై దానం నాగేందర్ చర్చను ప్రారంభించారు. ఆయన మాట్లాడటంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు మాట్లాడేందుకు అవకాశమివ్వడంపై అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులపై దానం పరుషపదజాలం ఉపయోగించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. తన వ్యాఖ్యలపై దానం నాగేందర్ వివరణ ఇచ్చారు.తాను సభలో గతంలో ఎప్పుడూ ఇలా మాట్లాడలేదన్నారు. సభలో తాను సీనియర్ వ్యక్తిని అన్నారు. తాను చేసిన వ్యాఖ్యల పట్ల దానం విచారం వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. తనను రెచ్చగొట్టారని, దీంతో తాను మాట్లాడవలసి వచ్చిందన్నారు. తన గురించి, తన పనితీరు గురించి అందరికీ తెలుసునన్నారు. అయినప్పటికీ తాను ఉపయోగించిన పదజాలం తెలంగాణలో మామూలే అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్... దానం వ్యాఖ్యలను పరిశీలించి అవసరమైతే రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు.

# ప్రజాభవన్‌కు సమీపంలోని పెట్రోల్ బంకులో మంటలు

భూగర్భ ట్యాంక్ మూత తీస్తుండగా చెలరేగిన మంటలు

పరుగులు పెట్టిన ప్రజలు

మంటలను ఆర్పిన సిబ్బంది



హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు సమీపంలోని పెట్రోల్ బంకులో శుక్రవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. భూగర్భ ట్యాంక్ మూత తీస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడున్న వారు పరుగులు తీశారు. పెట్రోల్ బంక్ సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు, సంఘటనాస్థలానికి చేరుకుని, ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు.

# జులైలో 22 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు: టీటీడీ ఈఓ శ్యామలరావు

తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్ యువర్ ఈఓ' కార్యక్రమం

టీటీడీ అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు వెల్లడి

దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్న టీటీడీ ఈఓ



తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ ఈఓ శ్యామలరావు 'డయల్ యువర్ ఈఓ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జులైలో 22 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా శ్రీవాణి దర్శన టికెట్లు పరిమితం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈఓ మాట్లాడుతూ... తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. కాగా, ఇప్పటికే నాసిరకం నెయ్యి సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌ను టీటీడీ బ్లాక్ లిస్టులో పెట్టింది.
ఇక తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ఆధునికీకరించాలని నిర్ణయించినట్లు చెప్పిన ఈఓ శ్యామలరావు... ఆ మేరకు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో భక్తుల నుంచి వచ్చిన విమర్శలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయి ప్రక్షాళనకు టీటీడీ కార్యాచరణ సిద్ధం చేసిందని ఈఓ శ్యామలరావు ఇటీవలే చెప్పారు.

## నిశాంక, వెల్లలాగే హాఫ్ సెంచరీలు..
# భారత్ లక్ష్యం ఎంతంటే..?



కొలంబో వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత్ బౌలింగ్ తో అదరగొట్టింది. ఆతిధ్య శ్రీలంకను తక్కువ స్కోర్ కే కట్టడి చేసి సత్తా చాటారు. అక్షర్ పటేల్.. కుల్దీప్ యాదవ్ లతో పాటు బౌలర్లందరూ సమిష్టిగా రాణించడంతో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 230 పరుగులు మాత్రమే చేయగలిగింది. 66 పరుగులు చేసిన దునీత్ వెల్లలాగే టాప్ స్కోరర్ కాగా.. ఓపెనర్ నిస్సంక (56) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకకు సిరాజ్ బిగ్ షాక్ ఇచ్చాడు. ఓపెనర్ ఆవిష్క ఫెర్నాండో ను ఒక పరుగుకే అవుట్ చేసి శుభారంభం ఇచ్చాడు. కుశాల్ మెండిస్(14), సుధీర సమర విక్రమ్ (8), అసలంక(14), లియాంగ్ (20) క్రీజ్ లో కుదురుకున్నట్టు కనిపించినా.. పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. దీంతో శ్రీలంక వరుస విరామాల్లో వికెట్లను కోల్పోయింది. వికెట్లు పడుతున్న మరో ఎండ్ లో నిశాంక భారత బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నాడు. అయితే వాషింగ్ టన్ ఒక అద్భుతమైన బంతితో నిశాంక ను పెవిలియన్ కు పంపించడంతో లంక జట్టు 101 పరుగులకే సగం జట్టును కోల్పోయింది. ఈ దశలో శ్రీలంక 150 పరుగులు చేయడం కూడా కష్టంగా అనిపించింది. అయితే 21 ఏళ్ళ దునీత్ వెల్లలాగే అనూహ్యంగా పోరాడాడు. లోయర్ ఆర్డర్ లో
కీలక భాగస్వామ్యాలు నిర్మిస్తూ లంక జట్టు స్కోర్ ను 200 పరుగులు దాటించాడు. హసరంగా(24), అఖిల ధనుంజయ్ (17) లతో కలిసి హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీసుకోగా.. మహమ్మద్ సిరాజ్, దూబే, కుల్దీప్ యాదవ్, సుందర్ లకు తలో వికెట్ దక్కింది.


# మరో పతకానికి అడుగు దూరం.. ఫైనల్లో మను భాకర్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళా షూటర్ మను భాకర్ మరో పతకం దిశగా అడుగులు వేసింది. శుక్రవారం జరిగిన మహిళల 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగం క్వాలిఫికేషన్‌లో మను ఫైనల్లో అడుగుపెట్టింది. 590 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. మొదటి ఎనిమిది మంది షూటర్లు ఫైనల్ చేరుకుంటారు. మను పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్ చేరడం ఇది మూడోసారి.అంతకుముందు మను భాకర్..10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు సాధించింది. తద్వారా, ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత ప్లేయర్‌గా, మహిళా షూటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇప్పుడు ఆమె మూడోసారి ఫైనల్ చేరడంతో.. భారత్ ఖాతాలో మరో పతకం చేరడం ఖాయమన్న మాటలు వినపడుతున్నాయి. అదే జరిగితే, మను ఒక ఒలింపిక్స్‌లో హ్యాట్రిక్ పతకాలు సాధించిన భారత క్రీడాకారిణిగా అవతరిస్తుంది.కాగా, ఇదే విభాగంలో పోటీ పడిన మరో భారత షూటర్ ఇషా సింగ్ 581 పాయింట్లతో 18వ స్థానానికి పరిమితమైంది.



# నల్ల బ్యాడ్జి ధరించిన భారత ఆటగాళ్లు.. కారణం ఏంటంటే..?



కొలంబో వేదికగా భారత్, శ్రీలంక మధ్య తొలి వన్డే ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచినా శ్రీలంక మొదట బ్యాటిగ్ చేస్తుంది. ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్ లో భారత టీమిండియా ఆటగాళ్లు నల్ల బ్యాడ్జీ ధరించి మైదానంలోకి దిగారు. భారత మాజీ క్రికెటర్, హెడ్ కోచ్ ఔన్షుమాన్ గైక్వాడ్ (71) క్యాన్సర్‌తో దీర్ఘకాలంగా పోరాడుతూ బుధవారం (జూలై 31) మరణించారు. ఇతనికి నివాళి అర్పించడానికి భారత క్రికెటర్లు మైదానంలో నల్ల బ్యాడ్జీలతో కనిపించారు. 'బుధవారం కన్నుమూసిన భారత మాజీ క్రికెటర్, కోచ్ అవున్షుమాన్ గైక్వాడ్ జ్ఞాపకార్ధంగా టీమ్ ఇండియా ఈరోజు నల్ల బ్యాండ్‌లు ధరించింది' అని బీసీసీఐ ట్వీట్ చేసింది. గైక్వాడ్ ప్రస్తుత వయసు 71 సంవత్సరాలు. భారత్ తరపున 1974 నుంచి 1987 వరకు క్రికెట్ ఆడారు. 40 టెస్టుల్లో 29 యావరేజ్ తో 1985 పరుగులు చేశారు. అతని ఖాతాలో రెండు సెంచరీలు 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 15 వన్డేల్లో 20 యావరేజ్ తో 269 పరుగులు చేశారు. టెస్టుల్లో అత్యధిక స్కోర్ 201 కాగా.. వన్డేల్లో 78.
ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే భారత్ 2024 లో తొలి వన్డే ఆడబోతుంది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తొలి వన్డే ఆడుతుండడంతో అందరి దృష్టి వీరిపైనే నెలకొంది. ఈ మ్యాచ్ లో తుది జట్టులో రిషబ్ పంత్ కు చోటు లభించలేదు. ముగ్గురు ఆల్ రౌండర్లకు తుది జట్టులో స్థానం దక్కింది. అక్షర్ పటేల్, వాషింగ్ టన్ సుందర్ లతో పాటు దుబేకు ప్లేయింగ్ 11 లో చోటు దక్కింది. మరో వైపు శ్రీలంక తరపున ఫాస్ట్ బౌలర్ సిరాజ్ తొలి

చంపు! కియారా అద్వానీ బ్లూ డ్రెస్ ఫైర్



# అయ్యో శ్రీలీల.. మళ్లీనా?



టాలీవుడ్ ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది యంగ్ బ్యూటీ శ్రీలీల. పెళ్లి సందడి మూవీతో కుర్రాళ్ల మనసులు దోచుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత రవితేజతో చేసిన ధమాకా మూవీ సూపర్ హిట్ కావడంతో వరుస ఆఫర్లు అందుకుంది. టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారిపోయింది. కానీ కొద్దిరోజులుగా శ్రీలీలకు లక్ సరిగ్గా కలిసి రావడం లేదనే చెప్పాలి. గత ఏడాది నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు శ్రీలీల రాగా.. అందులో మూడు చిత్రాలు డిజాస్టర్లుగా మిగిలాయి. భగవంత్ కేసరి మాత్రమే హిట్ అయింది. 2024లో సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం మూవీతో థియేటర్లలోకి వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ సినిమా.. మిక్స్ డ్ టాక్ అందుకుంది. దీంతో సినిమాలకు కొద్ది రోజులు బ్రేక్ ఇచ్చి స్టడీస్ పై ఫోకస్ పెట్టాలని ఫిక్స్ అయిందట శ్రీలీల.
ఈ నేపథ్యంలో పలు భారీ సినిమాల ఆఫర్లు వచ్చినా శ్రీలీల రిజెక్ట్ చేసిందని వార్తలు వచ్చాయి. కొన్ని నెలలుగా కొత్తగా ఒక్క సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు ఈ బ్యూటీ. ప్రస్తుతం ఆమె చేతిలో పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే ఉంది. విజయ్ దేవరకొండ మూవీ నుంచి ఆమెనే తప్పుకుంది. అయితే యంగ్ హీరో నితిన్.. రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీలనే హీరోయిన్ గా నటిస్తుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఎక్స్ ట్రా ఆర్డినరీ సినిమా టైమ్ లో కూడా నితిన్.. శ్రీలీలతో మరో మూవీ చేస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు రాబిన్ హుడ్ నుంచి ఆమెను తప్పించినట్లు టాక్ వినిపిస్తోంది. శ్రీలీలను రాశీ ఖన్నాతో రీప్లేస్ చేసినట్లు తెలుస్తోంది. ముందు ఈ ప్రాజెక్ట్ లో హీరోయిన్ గా రష్మిక మందన్న అనుకున్నారు. ఆమె తప్పుకోవడంతో శ్రీలీలను సెలెక్ట్ చేశారట. ఇప్పుడు ఈమెను తప్పించి రాశిని ఎంచుకున్నట్లు సమాచారం.
కానీ కొందరు ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీలీల నటించనుందని, రాశి కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. దీనిపై మేకర్స్ అధికారిక ప్రకటన ఇస్తేనే అసలు విషయం తెలుస్తుంది. ఇప్పటికే రాశీ ఖన్నా, నితిన్ శ్రీనివాస కళ్యాణం మూవీలో నటించగా.. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మరి రాబిన్ హుడ్ సినిమా విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాలంటే వేచి చూడాలి.

టిల్లూ స్క్వేర్ ఈవెంట్‌లో అనుపమ పరమేశ్వరన్ మెరిసింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com